ANDHRA BHOOMI Phones: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd. A-309

గొప్ప తగ్గింపు అమ్మకం
10% నుంచి 30% వరకు
1వ తారీఖు నుంచి ఆగస్టు నెలాఖరు వరకు
కంచి, బెంగుళూరు, బనారసు, దర్భవరం, సిల్కు చీరలు, అన్నిరకాల హాండ్‌లూమ్ కాటన్ చీరలు దొరుకును
బెజుగం వెంకయ్య
(B. VENKIAH)
బట్టల వ్యాపారం
ఫోన్: షాపు: 72848 నివాసము: 73885
Guchi

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111501

తరిగి సమయాన్ని ఉపయోగించి అధ
నపు ఆదాయం సంపాదించిన వారికి
పరవళాళ... సమయాన్ని
మా చిట్ ఫండ్ పథకంలో చందాలను
చెల్లించుటకు వినియోగించి పుణ్యాల
ముగా కమిషన్ సంపాదించండి!
ధనం మూర్ధన్యం
సంపాదించండి!
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదిత్య సెంటర్, హైదరాబాద్-1
ఫోన్: 46225

సంపుటి 6: సంచిక 299 ★ సికిందరాబాద్ 3-8-1966 బుధవారం ★ 4 పేజీలు: 8 పైసలు

ప్రభుత్వ విధానాలవల్ల జాతి పతనమైపోయినదని నిశిత విమర్శ

కాంగ్రెసుకు అధికారంలో ఉండే హక్కు లేదని కృపలానీ, లోహియా, ఎ.కె. గోపాలన్ ప్రభృతుల వాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (పి.టి.ఐ)

ప్రభుత్వ విధానాలవల్ల జాతి పతనమైపోయినదనీ అధికారంలో ఉండే హక్కు కాంగ్రెసుకు లేదనీ ప్రతిపక్ష నాయకులు లోక్‌సభలో నిశితంగా విమర్శించారు.

అనిశ్చిత విధానాలపై తిరిగి నేడు చర్చ కొనసాగిన సందర్భంలో ప్రసంగిస్తూ, శ్రీ ఎ. కె. గోపాలన్, డాక్టర్ లోహియా, ఆచార్య కృపలానీ ప్రభృతులు ప్రభుత్వ విధానాలను నిశితంగా విమర్శించారు.

ప్రభుత్వ "దివాళాకోరు విధానాలను" నిశితంగా విమర్శిస్తూ, అణచివేత చర్యలకు ఎంతగా పాల్పడినా ప్రజా వెల్లువను నిలారించజాలరని, ప్రస్తుత ప్రభుత్వాన్ని అధికారం నుండి దింపే వరకూ ప్రజలు విశ్రమించబోరని అతి కాఠిన్యమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రకటించారు.

మరి అరువెలలో ప్రభుత్వం పట్ల కోట్ల రూపాయల అవిశ్వాస ప్రకటన అదుగుతుందనీ ఆయన అన్నారు. కాంగ్రెసు గద్దెదిండపడంలో కొన్ని రాష్ట్రాలలో ప్రతిపక్షాలు విజయం పొందిచగలదని ఆయన విశ్వాసం ప్రకటించారు. తమ రాష్ట్రమైన కేరళలో అయితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పీర్చాటు చెయగల అవకాశం ఇరకాశ్వతంగా పోయినప్పటికీ ప్రభుత్వానికి ఇది ఆశ్చర్యం కలిగించవచ్చునని ప్రజలకు తాదనీ ఆయన అన్నారు.

"బంద్" ఉద్యమాలు, పన్నుల ద్వారా ప్రభుత్వపట్ల ప్రజలు ఈవరకే అవిశ్వాసం ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగులసమ్మె రానున్న పరిణామాలకు మాచన మాత్రమే, ఎంత కఠోరమైనప్పటికీ వాస్తవాన్ని చూడకుండా ప్రభుత్వం ఇంకా కళ్ళుమూసుకుపోతుంటే లాభం. ఏ, పన్నులోళ్ళే ఉద్యమాలు ఆగిపోవు. ప్రజాభిప్రాయంపట్ల ప్రభుత్వానికి సమాత్రం గౌరవమన్న రాజకీయమాలిసి ఉండేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని ఎంతగా విస్మరిస్తున్నదంటే ఇంత జరిగినా అధికారాన్ని ఇంకా అంటిపెట్టుకొని ఉండాలనే చూస్తున్నదని ఆయన విమర్శించారు.

ఇప్పటికీ వాలుగువేలకు గడచిపోయి నప్పటికీ వాలుగవ ప్రణాళిక స్వరూపం కనుచూపు మేరలో రాలేదు. ప్రైవేట్ ప్లానింగ్ కమిషన్ రూపొందిస్తున్నట్టు తనిపించిన వాస్తవంగా ప్రణాళికా లక్ష్యాలు న్యూయార్క్, వాషింగ్టన్‌లలో నిర్ణయమవుతున్నాయి. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ప్రభుత్వంపై పరుతులు విరించేటంగా పరిస్థితి దిగజారిందని పేర్కొంటూ ప్రభుత్వ ఆర్థిక విధానాలను ఆయన తీవ్రంగా ఖండించారు.

విజాతీయులలో ఇండియా అగ్రస్థానమని విదేశ వ్యతిరేకతలో తడువుతుంటే తనకు సిగ్గనిపిస్తున్నదని ఆయన అన్నారు. విజాతీయులలో ప్రపంచపోటీ అరిపిలే కొలి మూడు సూత్రాలూ ఆహార ఆర్థిక, ప్లానింగ్ మంత్రులకు లభిస్తుందని తాను గట్టిగా చెప్పగలనని కూడా ఆయన అన్నారు.

రూపాయి విలువ తగ్గింపునకు విదేశ ఒత్తిడి లేదని ప్రజలకు విదేశ సహాయం తగ్గింపుపైనే ఆధారపడి ఉన్నదనీ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలిపినదని శ్రీ గోపాలన్ అన్నారు.

కమ్యూనిస్టు (మార్క్సిస్టు) నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రసంగిస్తూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అణచివేయటంలో ప్రభుత్వం "హిట్లర్" పద్ధతులను ఉపయోగిస్తున్నదని ప్రభుత్వంపై ఆరోపణ చేశారు. "పొరుగు రాజ్యాలతో" వివాదాలను కాంతియుక్తంగా పరిష్కరించుకోవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

లోహియా విమర్శ

1966వ సంవత్సరం రూపాయి విలువ తగ్గింపువకూ, తుచ్ఛాధికూ, మారు పేరుగా నిలుస్తుందని వయస్సత్ సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ రామ్ మనోహర్ అన్నారు.

అతలాలాది ప్రజలు ప్రభుత్వానికి విధేయులై లేరు. ప్రభుత్వ విధానాల పై ఫల్యాహా పై తవ్యవత్తులై ఉద్యమ నిర్వహణకు సన్నాహమవుతున్నారు.

ప్రభుత్వం ఒకపక్కన పెద్దపెద్ద భవనాలు నిర్మిస్తు మరోపైపున మురికివాడల సంగతి పట్టించుకోవడంలేదు. ప్రధాని నుండి ఎంతో ఆశించి 24 కోట్ల మంది భారతీయ మహిళలు నిరాశకు గురైనారని ఆయన విమర్శించారు.

విదేశాలకు "తల వాగ్గే" రూపాయి విలువను ప్రభుత్వం తగ్గించినదని ఆయన చెప్పారు

స్వాతంత్ర్యం లభించిన నప్పుడు ఉన్న విదేశ మారక ద్రవ్యాన్ని దూరదృష్టితో వివ్వమైన ప్రణాళికతో వినియోగించుకొని ఉంటే బాగా అభివృద్ధిపరిచేదని అన్నారు. ఇప్పుడు నిధానాలలో ప్రభుత్వం ప్రజలను మోసగిస్తున్నదని ఆయన అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు అనంతరం ధరలు పెద్దగా పెరగలేదనే ప్రధాని ప్రకటనను డాక్టర్ లోహియా ఖండించారు.

శ్రీ కె. మహావీర్ (డి.యం.కె) అవిశ్వాస తీర్మానాన్ని బలపరచగా కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు ఎ.పి. గుహాపాండే ప్రభృతులు ప్రభుత్వాన్ని సమర్థించారు.

అధికారంలో ఉండేహక్కు కాంగ్రెస్ కు లేకపోగా కొల్పోయినదని శ్రీ కె. పి. కృష్ణన్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు తమకు ఎంతో నష్టం చేకూరినదని ఆయన పేర్కొన్నారు.

(మిగతా తర్వాత పేజీలో)

క్వెట్టాలో భూకంపం

కరాచీ, ఆగస్టు 2

ఇక్కడికి ఉత్తరంగా 400 మైళ్ళ దూరంలో క్వెట్టా పట్టణంలో నేడు మూడు సార్లు భూమి కంపించింది. ప్రజలు భీతావహులై ఇళ్ళలోనుంచి వీధులలోకి పరుగెత్తారు.

అస్తి నష్టానికి ప్రాణహాని కాని కలుగలేదని తొలి వార్తలు పేర్కొంటున్నాయి.

1935లో తీవ్ర భూకంపం సంభవించినప్పుడు ఈ పట్టణంలో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

ప్రస్తుతమైన భూకంపం వలితంగా క్వెట్టా పట్టణంలో అనేకభవనాలు కూలిపోయాయి. వైద్యబృందాలను సహాయక సర్వంతకు ఇతర అధికార బృందాలను హుటాహుటాన క్వెట్టాకు పంపించారు.

తెల్లవారుఝామున 8 గంటల వేళ తొలిసారిగా భూమి కంపించినది. ఎండ వేడికి పెక్కుమంది వీధులలోనే పడుకోవడం వల్ల, అనవసరం పెద్దగా సంభవించి ఉండదని భావిస్తున్నారు.

క్వెట్టా పట్టణం అఫ్గనిస్థాన్ సరిహద్దు సమీపంలో ఉన్నది.

రష్యా ప్రధానిగా కొసిగిన్ తిరిగి ఎన్నిక

మాస్కో, ఆగస్టు 2

సోవియట్ యూనియన్ ప్రధానిగా అలెక్సీ కొసిగిన్ తిరిగి ఎన్నికయ్యారు. నేడు జరిగిన సుప్రీమ్ సోవియట్ సమావేశంలో ఆ ఎన్నిక జరగింది.

నగర కాలేజి విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, ఆగస్టు 2 (పి.టి.ఐ)

ఉస్మానియా విశ్వవిద్యాలయాల అధికారులు సూచిత నిబంధనలను ప్రవేశపెట్టడానికి నిరసనగా 600 మందికి పైగా కాలేజి విద్యార్థులు నేడు ఇక్కడ ప్రదర్శనలు జరిపారు. సైన్స్ విద్యార్థులు పరీక్షలలో కృతార్థులు కావడానికి "రియర్" "ఫ్రాక్షన్స్" పరీక్షల రెండిటిలో మా విడివిడిగా ప్యాసుమార్కులు సంపాదించాలని మూడవ నిబంధనలో నిర్బంధం విధించారని వారు చెప్పారు. ఇంతవరకు రెండిటిలో మా వచ్చిన మార్కులను కలిపి "ప్యాసు" మార్కులు వచ్చినదీ, లేనిదీ చూపారు.

రేపు కూడా సమ్మె కొనసాగిస్తామని విద్యార్థులు నిర్ణయించారు.

నాగార్జునసాగర్ నుండి నేడే కాలువలకు నీటి విడుదల

వర్తమానసంవత్సరంలో నిర్మాణ కార్యక్రమానికి కేంద్రం మరికోటి రూపాయల సహాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కుడి ఎడమ కాలువలను పరిశీలించడానికిగాను రేపు ఉదయం 6-7 గంటలమధ్య నాగార్జునసాగర్ రిజర్వాయర్ మండి ప్రధానంగా నీటిని వదలుతున్నారు. ఈ నెల ఆఖరివారంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం జరుపనున్న విషయం పాఠకులకు విదితమే.

రేపు కాలువలకు వదలనేరునుకూడా వ్యవసాయభూములకు ఉపయోగించుకోవచ్చును.

గత ఆదివారంనాడు నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో నీటిమట్టం 490 అడుగుల స్పిల్ వే స్థాయిని అధిగమించినది. స్పిల్ వే వద్ద నీటిమట్టం గంటకు 0-02 అడుగు వంతున పెరుగుతున్నది. స్పిల్ వే వద్ద ప్రవహించే నీరు 80 వేల క్యూసెక్కులుకాగా, రిజర్వాయర్ లోకి వచ్చిపడేనీరు రెండు లక్షల క్యూసెక్కులు. నిన్న సాయంత్రం 6 గంటలప్పుడు నీటిమట్టం 495-5 అడుగులు ఉంది.

రాష్ట్ర చరిత్రలో "ఇది ఒకముఖ్య ఘట్టమని పేర్కొంటూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ సందర్భంలో ఒకసందేశ మిచ్చారు. ఈ నీటిని పూర్తిగా వినియోగించుకో వలసినదని రైతులకు ఆ సందేశంలో విజ్ఞప్తి చేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కుడివైపున 57 మైళ్ళ పొడవున, ఎడమవైపున 44 మైళ్ళ పొడవున కాలువలు త్రవ్వడం జరిగింది. వాటికి పంట కాలువలు మొదలైనవి కూడా త్రవ్వడం వల్ల 5 లక్షల 79 వేల ఎకరాలకు నీరు లభ్యమవుతుంది.

"అనందించె వారిలో నేను ప్రప్రథముడను" అని వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. మల్లారెడ్డి ఈ సందర్భంలో అన్నారు.

మరి కోటి రూపాయల సహాయం

వర్తమాన సంవత్సరంలో పాగే ప్రాజెక్టు పనికిగాను కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మరి కోటి రూపాయల మేరకు రుణ సహాయం మంజూరు చేసింది.

1955-56 వ సంవత్సరం నుండి ప్రాజెక్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి మంజూరు చేసిన రుణ సహాయం దీనితో 107 కోట్ల 66 లక్షలకు పెరిగింది.

ఈ మొత్తంపై 6 3/4 శాతం చొప్పున వడ్డీ చెల్లించాలి రుణం లభించిన తరువాత పదకొండు సంవత్సరాల నుండి మొత్తం 20 కాయితాలలో అసలుతో పాటు వడ్డీ చెల్లించాలి. సాధారణంగా ఇరవై సంవత్సరాలలో వడ్డీ చెల్లించాలి. ఒక వాయిదా తేదీకి, మరొక వాయిదా తేదీకి మధ్య వ్యవధి ఎక్కువ ఉంటుంది.

పాత కాలువల లాళ్ళ పొడవే రైతుల మధ్య అభివృద్ధి నిమిత్తమేనని రాష్ట్ర ప్రభుత్వం రుణాన్ని తిరిగి చెల్లిస్తున్నది

పి. ఎల్-480 ధాన్యం రవాణా ఖర్చు 28 కోట్లు పెరుగుదల

రూపాయి విలువ తగ్గింపు ఫలితం

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (యు ఎన్ ఐ)

రూపాయి విలువ తగ్గింపు కారణంగా పి ఎల్-480 ఆహార ధాన్యాల ఒప్పందం క్రింద దిగుమతి అయ్యే సరుకులకు రవాణా ఖర్చులు 28 కోట్ల రూపాయలకు పెరగడం సంభవమని ఆహార శాఖ స్టేటు మంత్రి శ్రీ పి. గోవిందా మీనన్ నేడు లోక్ సభలో చెప్పారు.

ఈ వ్యయపు పెరుగుదల విషయంలో అమెరికా ప్రభుత్వంతో ఎట్టి ఒప్పందం కుదుర్చుటలో లేదని కూడా ఆయన తెలిపారు.

బాయిదాల పద్ధతిపై ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ కొనుగోలు చేసిన కారవెల్ విమానాల ఖరీదు క్రింద రూపాయి విలువ తగ్గింపు కారణంగా 10.10 కోట్ల రూపాయలు చెల్లించ వలసి ఉంటుంది.

ఉన్నత విద్యకు ఉమ్మడి జాబితాలో చేర్చడానికి రాష్ట్రాల వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (పి.టి.ఐ)

ఉన్నత విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చాలన్న తన ప్రతిపాదనను పంజాబ్ తప్పించి మిగతా అన్ని రాష్ట్రాలు వ్యతిరేకించినట్లు విద్యా మంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభలో చెప్పడం జరిగింది.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ బిల్లు తర్వాత సమాధాన మిస్తూ శ్రీ చాగ్లా ప్రకటనయం తెలియ జేశారు.

శ్రీ చాగ్లా ప్రవంగించిన తర్వాత బిల్లును సభ ఆమోదించినది.

కామన్‌వెల్త్ సభకు అయూబ్ హాజరుకారట

కరాచి, ఆగస్టు 2 (రాయిటర్)

వచ్చేనెల లండన్‌లో జరగనున్న కామన్ వెల్త్ ప్రధానుల సమావేశానికి అయూబ్ ఖాన్ హాజరు కాకపోవచ్చునని ఆయన స్థానే మంత్రివర్గ సభ్యులలో ఎవరో ఒకరు హాజరవుతారని పాకిస్తాన్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

శనివారంనాడు అబ్దుల్లా జయప్రకాశ్ సమావేశం

మద్రాస్, ఆగస్టు 2 (పి.టి.ఐ)

పేద్ద అబుల్లాతో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సమావేశం కావడానికి ప్రభుత్వం అనుమతించినట్లు తెలుస్తున్నది

ఈ వారంలో కొడైకెనాల్ వెళ్ళినప్పుడు శ్రీ జయప్రకాశ్ అయనను కలుస్తారు. బహుశా ఈనెల రెవ తేదీన ఆ సమావేశం జరగవచ్చు.

దైవికంగా తప్పిన బస్సు ప్రమాదం

మద్రాసు, ఆగస్టు 2 (పి.టి.ఐ)

ఇక్కడ నిన్న ఉదయం కూవమ్ నది మీద పోతున్న బస్సు ప్రేకులు సరిగా పనిచేయక పోవడంతో వంతెన గోడకు ఢీకొంది. అగోడ విరిగి, పడిపోయింది. అయితే బస్సు ఇంకా ముందుకుపోయి వంతెన గోడ అంతున అంటిపెట్టుకొని ఉన్న రెండు తళాల ఆధారంతో గాలిలో తేలి పోతున్నట్టు నిలిచింది. అయితే బస్సులో ఉన్న పలువురు ప్రయాణీకులూ సురక్షితంగా ఉన్నారు.

ప్రేకులు సరిగా పనిచేయక పోవడంతో డ్రైవర్ కంగారుపడి, గట్టిగా అరచినపుడు ప్రయాణీకులందరూ బస్సుపుండి దుముకేశారు.

ఇద్దరు ప్రయాణీకులకు మాత్రం చిన్నపాటి గాయాలు తగిలాయి. వారిని అస్పత్రిలో చికిత్సచేసి పంపేశారు.

రక్షణ చట్టం క్రింద శిక్ష అనుభవిస్తున్న 26గురికి క్షమాభిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2

గత సంవత్సరం భారత రక్షణనిబంధనలక్రిందనూ హిందీ వ్యతిరేకోద్యమంలో పాల్గొనడంవల్ల రక్షణ చట్టం క్రిందనూ శిక్షలను అనుభవిస్తున్న 26 మందిని క్షమించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

వీరంతా వెల్లూరు జిల్లాకు చెందిన వారే.

అడవులలో ఉచితంగా పశువులను మేపుకొనడానికై రైతులకు అనుమతి

వచ్చేజూన్ నెలవరకు సౌకర్యాన్ని కొనసాగించాలని రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2

రైతులకు సహాయం చేయడానికై అడవులలో ఉచితంగా పశువులను మేపుకొనవలసిన సౌకర్యాన్ని ఇకముందుకూడా కొనసాగించాలని నేడు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

గత సంవత్సరం వర్షాభావంవల్ల పశువుల మేత కరవు పెరిగిపోయిన కారణంగా అడవులలో ఉచితంగా తమ పశువులను మేపుకోవడానికి రైతులకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.

ఈ సంవత్సరం వర్షాలు కురిసి, పరిస్థితులు కొంత మెరుగుపడినప్పటికీ పశువుల మేతకోసం ఇప్పుడు విత్తనాలు వేసినా అది సవరంగా చేతికిరావు. ఇప్పుడిస్తున్న ఈ కారుణ్యం వచ్చే జూన్ నెలవరకు అమలులో ఉంటుంది.

వ్యవసాయాధారితులకోసం రైతులకు మధ్యకాలిక రుణాలివ్వడానికి వీలుగా రిజర్వ్ బ్యాంకు నుండి రాష్ట్ర సహకార కేంద్రం బ్యాంకు విసుకునే 220 లక్షల రూపాయలకు ప్రభుత్వం ఉండడానికి కూడా నిర్ణయించింది.

వినియోగదారుల సహకార సంఘాల ద్వారా సరఫరాచేయడానికి వడ్డు, పప్పుదినుసులు కొన్నాళ్ళు కేంద్రప్రభుత్వం నుండి రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు 100 లక్షల రూపాయల నగదు సదుపాయం పొందడానికి హామీ ఉండడానికి కూడా నిర్ణయించింది.

వ్యవసాయ సహకార సంఘాలు ఇప్పుడు ఇస్తున్న రుణాలు సరిపోవడంలేదు. ఇవి ఎంతో ఆశించి 24 కోట్ల మంది భారతీయ మహిళలు నిరాశకు గురైనారని ఆయన విమర్శించారు.

విదేశాలకు "తల వాగ్గే" రూపాయి విలువను ప్రభుత్వం తగ్గించినదని ఆయన చెప్పారు

స్వాతంత్ర్యం లభించిన నప్పుడు ఉన్న విదేశ మారక ద్రవ్యాన్ని దూరదృష్టితో వివ్వమైన ప్రణాళికతో వినియోగించుకొని ఉంటే బాగా అభివృద్ధిపరిచేదని అని అన్నారు. ఇప్పుడు నిధానాలలో ప్రభుత్వం ప్రజలను మోసగిస్తున్నదని ఆయన అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు అనంతరం ధరలు పెద్దగా పెరగలేదనే ప్రధాని ప్రకటనను డాక్టర్ లోహియా ఖండించారు.

శ్రీ కె. మహావీర్ (డి.యం.కె) అవిశ్వాస తీర్మానాన్ని బలపరచగా కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు ఎ.పి. గుహాపాండే ప్రభృతులు ప్రభుత్వాన్ని సమర్థించారు.

అధికారంలో ఉండేహక్కు కాంగ్రెస్ కు లేకపోగా కొల్పోయినదని శ్రీ కె. పి. కృష్ణన్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు తమకు ఎంతో నష్టం చేకూరినదని ఆయన పేర్కొన్నారు.

(మిగతా తర్వాత పేజీలో)

పాకిస్తాన్‌కు చైనానుండి లక్ష టన్నుల బియ్యం

కరాచి, ఆగస్టు 2 (యు.పి.ఐ)

పాకిస్తాన్ కు చైనా లక్ష టన్నుల బియ్యం సరఫరా చేయడానికి గాను ఉభయదేశాలు నేడు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

టర్కీ, ఇరాన్ లద్వారా పాకిస్తాన్‌కు శాబర్ జెట్ ఫైటర్ల సరఫరా

రాజ్యసభలో చవాన్ వెల్లడి : రక్షణకు తగు ఏర్పాట్లు చేశామని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (యు.ఎన్.ఐ)

టర్కీ, ఇరాన్ లద్వారా పాకిస్తాన్ శాబర్ జెట్ ఫైటర్లను పొందినట్లు భారత ప్రభుత్వానికి సమాచారం అందినదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

పాకిస్తాన్ సైనిక పర్యాటకాలపై పత్రికలో ఒక ప్రకటనచేసిన అనంతరం సభ్యుల ప్రశ్నలకు సమాధానంచెబుతూ, పాకిస్తాన్ సైనికసన్నాహాలవల్ల కలిగే పరిణామాలను మన రక్షణాధికారులు మన ప్రభుత్వం పూర్తిగా గుర్తించిందని శ్రీ చవాన్ అన్నారు.

పాకిస్తాన్ గూఢచారి కార్యకలాపాలు, పాకిస్తానీల ఆక్రమణ ప్రవేశం సాగకుండా ప్రభుత్వంకట్టుదిట్టాలుచేస్తుందని ఆయన హామీఇచ్చారు. ఆక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీల కొందరిని గెంటివేయటం జరిగిందనీ వారిలోనున్న పాకిస్తానీలు ప్రవేశిస్తున్న సూచనలేమీ లేవనీ ఆయన వివరించారు.

పాకిస్తాన్ సైనికావసరాలకుఅంచనా వేయటానికై అమెరికా కొత్తరాయబారికొకరిని ఇటీవల అనేశానికిపంపినట్టు ప్రభుత్వానికి తెలుసునా అని, పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సామగ్రిని సరఫరా చేయటానికి యత్నాలు జరుగుతున్నసంగతి తెలుసునా అని శ్రీరామ రెడ్డి ప్రశ్నించారు.

కాశ్మీర్, విక్కిమ్‌లలో సైనికపరంగా కేంద్రీకరణ మొత్తం ఉత్తర సరిహద్దుపొడవునా వారి సైనిక సంచలనం కొనసాగుతుండటం దృష్ట్యా అవసరమైన రక్షణ చర్యలను ప్రభుత్వం గైకొన్నదని శ్రీ చవాన్ పేర్కొన్నారు. శ్రీ సీతారామ్ జైపూరియా ప్రశ్నకు సమాధానంలో ఆయన పై విషయం తెలిపారు.

మరోసభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ, తూర్పుపాకిస్తాన్‌లో రెండు అయుధ కర్మాగారాలను వెంకొల్పుతున్నారని అధునిక ఆయుధాల తయారికి పాకిస్తాన్ బారికి సైనికాభివృద్ధిపొందుతున్నదని ఆయన పేర్కొన్నారు. అక్కడ తయారయ్యే ఆయుధాలేమిటో ఖచ్చితంగా ఇంకా తెలియలేదని ఆయన అన్నారు.

టాంక్ బండ్ క్రిందిస్థలాల సేకరణ సమస్యపై 10వ తేదీనకార్పొరేషన్ చర్చ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2

టాంక్ బండ్ క్రింద భూములను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సేకరించి, వాటిని ఇళ్ళ స్థలాలుగా అభివృద్ధి చేసి, తక్కువ ఆదాయ వర్గాలకు విక్రయించాలనే ప్రతిపాదనపై నెల రేగిన వివాదం యీ నెల 10 వ తేదీన తిరిగి చర్చకు వస్తుంది.

ఈసమస్యను పరిశీలించడానికి కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని, 16 మంది ప్రతిపక్ష సభ్యులు లిఖిత పూర్వకంగా కోరారు ఈ నెల 10 వ తేదీన ప్రత్యేక సమావేశం జరపాలని, ఆ రోజున దానిపై చర్చ జరగాలని మేయర్ శ్రీమతి పరోతినీదేవి నిర్ణయించారు.

టాంక్ బండ్ క్రింద గల 230 ఎకరాల భూమిని కార్పొరేషన్ సేకరించి ఇళ్ళ స్థలాలుగా అభివృద్ధిచేయాలని రెండు సంవత్సరాల క్రిందట కార్పొరేషన్ నిర్ణయించినది. ఇంతే వంద ఎకరాల స్థలం మాత్రమే సేకరించవలసినదిగా స్థాయీ సంఘానికి మున్సిపల్ కమిషనర్ ప్రతిపాదనలు పంపించారు. కమిషనర్ ప్రతిపాదనను, అధిక సంఖ్యాకుల వోటులో, స్థాయీ సంఘం ఆమోదించింది.

కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం గైకొన్న నిర్ణయానికి విస్నంగా స్థాయీ సంఘం గైకొన్న యీ నిర్ణయం పట్ల ప్రతిపక్ష సభ్యులు ఆశ్చర్యం ప్రకటించారు. మలక్ పేట టాంక్ బండ్ ప్రాంతం స్థలాల విషయంలో కార్పొరేషన్ అధికారులు పక్షపాత వైఖరిని కార్పొరేషన్ నిర్ణయానికు విస్నంగా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు అన్నారు. ప్రతిపక్ష సభ్యులు యీ అంశంపై ప్రవేశపెట్టిన తీర్మానాన్ని 10వ తేదీన జరిగే సమావేశంలో పరిశీలిస్తారు.

కమిషనర్, స్థాయీసంఘం యీ విషయంలో గైకొన్న చర్యలను గర్హించి స్థలాల సేకరణ విషయంలో సర్వసభ్య సమావేశం చేసిన నిర్ణయాలను తక్షణం అమలు పరచాలని, దీనిపై గైకొన్న చర్యలనుగూర్చి రెండు వారాలలో కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి తెలియ చేయాలని ప్రతిపక్ష సభ్యులు తీర్మానంలో పేర్కొన్నారు.

కాశ్మీర్ తమదేనని చైనా వాదం

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (యు. ఎన్. ఐ)

కాశ్మీర్ చైనా భూ భాగంలోనిదేనని పెకింగ్ అంటున్నదా అని ప్రభుత్వానికి తెలియదని విదేశ వ్యవహారాల మంత్రి నేడు రాజ్యసభలో చెప్పారు.

కాశ్మీర్ లోని కొన్ని భాగాలు తమవేనని చైనా వాదిస్తున్నదని 1960 లో జరిగిన అధికారుల సమావేశంలో కాశ్మీర్ మన తమ భూ భాగంగా చూపే పటాలను భారత అధికారులకు ఇచ్చారని శ్రీ స్వరణ్ సింగ్ తెప్పారు శ్రీ ఎస్. ఆర్. ఎం స్వామి ప్రశ్నకు సమాధానంగా ఆయన యీ విషయాలు తెలియ చేశారు.

అటువంటిపటం ప్రభుత్వంలో ఉన్నదా అనే విషయం తెలుసుకొని దానిని పాకిస్తాన్‌కు చూపించి కాశ్మీర్ పై పెకింగ్ నిజ వైఖరిని గూర్చి పాకిస్తాన్‌కు తమ విన్నపం తెలియచేయడం ఉచితంగా ఉండదా అని శ్రీ కె. పి. తిప్పా అడిగారు.

కేవలం పాకిస్తాన్ ప్రస్తుత వైఖరి దృష్ట్యా యదార్థ పరిస్థితి పాకిస్తాన్ స్వయంగా అర్థం చేసుకోవడం మంచిదని మంత్రి అన్నారు.

విధ్వంసక చర్యలను తలపెట్టిన నేరంపై అహమదాబాద్‌లో అరెస్టులు

అహమదాబాద్, ఆగస్టు 2 (యుఎన్ఐ)

అహమదాబాద్ హోలీపులు పేటి ఉదయం, మహాగుజరాత్ జనతా పరిషత్‌కు చెందిన 88 మంది అగ్రనాయకులను అరెస్టుచేశారు. పార్టీ పెట్టుపత్రుడు శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ మేయరు శ్రీ దినకర్ మెహతాకూడా అరెస్టయినవారిలో ఉన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించిన అఖిల భారత కార్యక్రమంలో ఒక భాగంగా పారిశ్రామికకార్యక్రమాలను అరవడానికి వారు కుట్రపన్నినట్టు ఆరోపించారు.

నిర్మాణ పనిచేస్తుంటే పోలీసులు చర్చ తీసుకోవడంలేదు అరెస్టుచేసినవారిని వెంటనే బేషరతుగా విడుదలచేయాలని వారికి "ఆ" క్లాసు తరగతి ఖైదీలు సౌకర్యాలు ఇవ్వాలని.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కేంద్ర కార్యాలయంఎదుటనున్న కూడలివద్ద మహాగుజరాత్ ఆందోళనోద్యమ సందర్భంలో ప్రాణాలు అర్పించిన మృతవీరుల స్మారకార్థం స్మారక చిహ్నం నిలకొల్పడానికి అనుమతిని ఇవ్వడానికి ప్రభుత్వం ఒత్తిడిని తెచ్చే నిమిత్తం ఆందోళనోద్యమం ప్రారంభించడానికి వారం రోజులు ముందుగా అరెస్టులుజరిగాయి.

అహమదాబాద్ కార్పొరేషన్‌లో మహా గుజరాత్ జనతా పరిషత్తుకు చెందిన 10 మంది సభ్యులను నేడు అరెస్టు చేయడంతో పురపాలకసంఘాన్ని ఒక సంవత్సరం పైబడి పరిపాలించినవర్గం ఇప్పుడు అల్పసంఖ్యాక వర్గమైంది.

అరెస్టయిన వారిలో మేయరు శ్రీ దినకర్ మెహతా అయన భార్య శ్రీమతి నళిని మెహతా కార్పొరేషన్ శాఖకు రెండు స్థాయి సంఘాల అధ్యక్షులు ఉన్నారు.

గత సంవత్సరాంతంలో నిర్మాణంలో ఉన్న కాలంలో మెహతాను కార్పొరేషన్‌కు ఎన్నుకొన్నారు.

77 మంది సభ్యులు గల కార్పొరేషన్‌లో పరిషత్ సభ్యుల సంఖ్య 48

రాష్ట్ర మిత్రపక్షాల కూటమి పాలనా కార్యదర్శి శ్రీ సుభోధ్ మెహతాకూడా అరెస్టయినవారిలో ఉన్నారు.

ప్రభుత్వ అధికారి ప్రదేశ్ (మిగతా తర్వాత పేజీలో)

పంచాంగం

బుధవారం-ఆగస్టు 3

స్వస్తిశ్రీ శాంభవమాన వత్సర దక్షిణాయన వర్షఋతు భాద్రపద మాస కృష్ణ పక్షం తిథి పాడ్యమి సాయంత్రం గం. 6-38 నిముల వరకు తదుపరి తదియ ధనిష్ఠ ఉదయం గం. 9-12 నిముల వరకు తర్వాత శతభిషం వర్జ్యం సాయంత్రం గం. 5-16 నిముల నుండి గం. 7-04 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము. ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభములు గృహప్రవేశములు యందు మార్పులకూ శుభకరం. సంబంధ విషయములకు గృహములకు శుభములు కొనగోలు చేయుటకూ సెక్యులెపన్ కూ శుభము.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నములకూ సెక్యులెపన్ కు, సంగీత నాటక చలనచిత్ర రంగ సంబంధ విషయములకు శుభము.

వ్యాపారరంగం; వెండిబంగారములు స్టాకులు, చేర్లు ధర హెచ్చును మూలెలు మార్కెటింగులు ప్రత్తి జనపనార యాతధముగా నుండును.

ఆంధ్ర భూమి

బుధవారం 3, ఆగస్టు 66

అసాధ్యమైన సూచన; ఐనా కొంత వివరణ

రాజకీయ పార్టీలసేవ ప్రజలు యిచ్చే వోట్లబలంతో అధికారంలోకి రావడానికి సర్వదా ప్రయత్నిస్తాయి. ప్రజాస్వామ్యవ్యవస్థలో అదినిహజం; ఈ వ్యవస్థ ప్రయోజనం కూడా అదే. లేకపోతే రాజకీయ పార్టీలను సాధించడం దేనికి? పోలీసులను సర్వదా చుట్టుకోవడం దేనికి? ఎన్నికలలో పాల్గొనకపోతే రాజకీయ పార్టీలు అధికారంలోకి ఎలా వస్తాయి? అప్పుడప్పుడు పాదుసమ్మేళనాలుగా, లేక సర్వసమ్మేళనాలుగా మారిపోతాయిగాని, రాజకీయ పార్టీలనే ఎలాఅనిపించుకుంటాయి?

మొదలైన ప్రాథమిక ప్రశ్నలు, సందేహాలు నిన్నటి సంపాదకీయంలోని సూచన మూలంగా కొందరు మేధావులకు, విద్యావంతులకు, కలిగాయి. ప్రతిపక్షాలు యీ ఒక్కసారైనా పరే ఎన్నికలకు దూరంగా ఉండాలనే సూచన ఆచరణ సాధ్యం కాదనీ, అటువంటి సూచన అర్థరహితమైనదనీ కొందరు మేధావులు తెలియచేశారు. అదీకాక, పోటీ అనేది లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ యథేచ్ఛగా అధికారంలోకి వచ్చి ఏకపక్ష నియంతృత్వాన్ని స్థాపిస్తే అంతటితో ప్రజాస్వామ్యం అంతరించినట్లే గదా అని అభిప్రాయపడ్డారు.

నిన్నటి సూచనను ప్రతిపక్షాలేవీ పాటించవు. రాజకీయవాస్తవికతలను, పరిస్థితులను అన్నింటినీ ఆకళించుకున్నప్పటికీ ఆ సూచనచేయడానికి కారణాలున్నాయి. ఎప్పటివలెనే ఎన్నికలు జరుగుతాయి. ప్రతిపక్షాలు విధిగా, వీలైనంత శక్తితో ఆర్భాటంతో పాల్గొంటాయి. దూషణల దుమారం యథావిధిగా చెలరేగుతుంది

ఐతే-కొద్దిమంది మేధావులైనా, దేశ శ్రేయస్సును కోరే కొద్దిమంది విద్యావంతులైనా ఆ సూచనను లోతుగా ఆలోచిస్తే అన్ని విధాలా అట్టడుగుకు దిగజారిపోయిన నైతిక విలువల పునరుద్ధరణకు ఏదో రకమైన తీవ్ర శస్త్రచికిత్స అవసరమని అంగీకరిస్తే అంతేచాలు. నేటి సమాజంలో సృజనాత్మకమైన ఆలోచనాశక్తి కొడిగట్టిపోయింది. వ్యగ్రమైన పతనాన్ని అతిమామూలుగా తీసుకుని నిర్లిప్తంగా కాలక్షేపం చేసే మనస్తత్వం అందరికీ వచ్చేసింది. సాంఘిక విలువలు, చైతన్యం ఎక్కడికక్కడ నీరుకారిపోతున్నా ఎవరూ పట్టించుకోరు.

ఇందులోనుండి జాతి బైటపడాలంటే ఏం చెయ్యాలి? రాజకీయపార్టీలకు ఎన్నికలలో పాల్గొనడం ముఖ్యం అంతవరకూ నిజమే. కాని ఎన్నికలు, తప్ప మరొక కార్యక్రమంలేని రాజకీయ పార్టీలు దేశానికి ఎందుకుపనికి వస్తాయి? ఇప్పటికి మూడు జనరల్ ఎన్నికలు జరిగాయి. ఒక్కొక్క ఎన్నిక సంఘాన్ని, మొత్తం జాతిని మరింత మరింత కలుషితం చేసింది. కాంగ్రెస్ పార్టీ కేవలం గెలుపు ఒక్కటే ప్రధానంగా పెట్టుకుని ఎంతటి అవినీతికైనా పాల్పడింది. అందువల్ల ప్రతిపక్షాలు కూడా అవే పద్ధతులను తప్పనిసరిగా అనుసరించాయి. వెరసి ఫలితమేమిటి? కులతత్వాలను రెచ్చగొట్టడం ధనాన్ని మంచినీటివలె ఖర్చుపెట్టడం మాయోపాయాలను ప్రయోగించడం స్వార్థం, మోసం - ప్రజాస్వామ్యం అంటే యింతేనని ప్రజలు అనుభవం ద్వారా నేర్చుకున్నారు.

ఒకసారి రుచి చూపించాక ఒక వ్యామోహాన్ని రెచ్చగొట్టాక, వాటి దుష్ఫలితాలను నిరోధించడం ఎవరి తరం? అందుకనే జాతి ప్రేరణలు, మూలవేళ్లనుండి మారిపోయాయి. సంఘ వ్యతిరేకంగా ప్రవర్తించి అడ్డదారి పడితే లాభదాయకమని తెలిసిన తర్వాత స్వార్థంకోసం అందరూ అదేపని చేస్తారు. అలచగొండి ఉద్యోగి, బ్లాక్ మార్కెట్ వర్తకుడు, కులతత్వ రాజకీయ నాయకుడు- అందరూ వృద్ధిలోకివచ్చి బలాన్ని పెంచుకుంటూంటే, కళ్లారాచూస్తున్న ప్రజలు ఏవిధంగా ప్రవర్తిస్తారు?

మూడు జనరల్ ఎన్నికలు జరిగినా ప్రతిపక్షాలు కాంగ్రెస్ బలాన్ని సవాలు చేసే స్థితిలో లేవు రాబోయే ఎన్నికలలోనైతం కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందనేది అందరికీ తెలుసు. కలగూరగంప ప్రతిపక్షాల సంఖ్య పెరుగుతున్నదిగాని తరగడం లేదు వాటి అనైక్యమత్యమే కాంగ్రెస్ కు శ్రీరామరక్ష

క్రియాత్మకంగా ప్రతిపక్షాలు సాధిస్తున్న దేమిటి? మెజారిటీవచ్చిందనే ఘనతను కాంగ్రెస్ పొందడానికి ఉపయోగపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకపు రంగస్థలానికి సైడు కర్టెనులుగా ఉపయోగపడుతున్నాయి. అంతకుమించి ఏం చేస్తున్నట్లు?

ఈ ఒక్కసారి వెనక్కు అడుగు వేసి కాంగ్రెసును యథేచ్ఛగా విడిచిపెడితే ఏమవుతుంది? ఏకపక్ష నియంతృత్వం వస్తుందనే వాదనలో పసలేదు. యథార్థంగా చూస్తే నేడు అమలులో ఉన్నది ఏకపక్ష నియంతృత్వంకాక మరేమిటి? ఆ సత్యాన్ని మరుగుపరచడానికి మాత్రం ప్రతిపక్షాలు ఉపయోగపడుతున్నాయి

ప్రతిపక్షాలు రాజకీయ సాధువులు కానక్కరలేదు. తమ బలాన్ని పెంచుకోవడానికైనా ఒక్కసారి ప్రయోగాన్ని చేసి చూడడం వాంఛనీయం పోటీలేకండా కాంగ్రెస్ గెలిస్తే అందులోంచి చాలా పరిణామాలు వస్తాయి. మొదటిది: ఎన్నికలకు ఖర్చు అనేది లేకపోయాక, కాంగ్రెస్ కు విరాళాలివ్వవలసిన అవసరం ధనికవర్గాలకు ఉండదు అటువంటి మొహమాటం తీరిపోయాక ధనికవర్గాలు ఎలా ప్రవర్తిస్తాయి? కాంగ్రెస్ ఎలా ప్రవర్తిస్తుంది? వారి పరస్పరమైత్రి పడిపోవడం

రెండవది: ఎన్నికలప్రచారం ప్రభుత్వంచేసే ఖర్చు పార్టీలు చేసే ఖర్చు — వాటి అవసరమే ఉండదు. కోట్లకొద్దీ రూపాయల ఖర్చును నివారించినట్లవుతుంది. ఆ మేరకు కొంత అవినీతిని తగ్గించినట్లే కదా?

మూడవది: కొత్త పరిణామం గురించి ప్రజానీకం కూడా స్థిమితంగా ఆలోచిస్తుంది. కులతత్వ ప్రాంతీయ దురభిమాన విద్వేషాలు కాస్త చల్లబడతాయి అసలు ప్రజాస్వామ్యమంటే ఏమిటి?— అని తీజ్ఞాస ప్రజలలో అనివార్యంగా వస్తుంది. అది నిజంగా అవసరం. వాంఛనీయమేకదా?

ప్రతిపక్షాలేవీ నిన్నటి సూచనను అంగీకరించవు. తేలికగా కొట్టిపారేస్తాయి అంతవరకూ తథ్యం. ఐతే, బ్రహ్మాండమైన నైతికవిప్లవం తప్ప మరేదీ యీ దేశాన్ని రక్షించలేదు. అది ఎలా వస్తుంది? కొద్దిమంది జిజ్ఞాసువులైనా కదిలి నిష్పాక్షికంగా ఆలోచిస్తే అంతేచాలు. ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎవరైనా సూచించగల్గితే మరీ మంచిది. అందరిలోనూ కదలిక రావడం ముఖ్యం. లేకపోతే యింకా యింకా దిగజారుడు తప్పదు. ప్రతిపక్షాలు ఆత్మశోధన చేసుకోగల్గాలి. లేకపోతే వారికీ, అధికారపార్టీకీ గుణాత్మకంగా తేడా ఏమున్నది?

పెద్దవేముల మహిళామండలి భవన ప్రారంభం

పెద్దవేముల, ఆగస్టు 2

"స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో దేవతలు అక్కడ కీర్తిస్తారు"ని ఆర్షికి మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మొన్నటి రోజున తాడూరు సమితి ప్రాంతంలోని పెద్దవేముల గ్రామంలో మహిళామండలి భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు. మహిళా సంక్షేమానికి ఇది ఈ జిల్లాలో నిర్మించిన మొదట భవనం. స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు ప్రముఖ స్థానం వహించారు. సంక్షేమ రాజ్యంలో కూడా వారు తమ గృహాలలోను, వ్యవసాయ క్షేత్రాలలోను సముచిత ప్రాధాన్యం వహిస్తున్నారు.

ఈ జిల్లాలో 16 మహిళా మండలి భవనాలను నిర్మించడానికి జిల్లాపరిషత్తు పూనుకొనినందుకు మంత్రి సంతృప్తిని ప్రకటించారు.

పెద్దవేముల మహిళా మండలిసభ్యులు అనుబంధ వృత్తులను అవలంబించి తమ ఆదాయాన్ని వృద్ధిచేసుకొంటున్నందుకు డాక్టర్ చెన్నారెడ్డి సంతృప్తిపడ్డారు. ఇక్కడ కుట్టుపని, ఆకుకుట్టు మొదలైన వృత్తి విద్యలలో శిక్షణను ఇస్తున్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఉపన్యాసం కొనసాగిస్తూ కొంటపల్లి వాగు ప్రాజెక్టువల్ల చేకూరగల సౌకర్యాలు వివరించారు. ప్రాజెక్టు ప్రాంతంలో పనిచేయడంగా జరుగుతున్న దురుకుఅయినవారుత్పన్నపై కెరారు.

మహిళా సంక్షేమ కార్యక్రమాలు విస్తృత పరచడానికి పరిషత్తు సభ్యులు యెక్కువ శ్రద్ధవహిస్తున్నారని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. భోజరెడ్డి చెప్పారు.

ఈ సందర్భంలో మంత్రి మేనకోడలు కుమార్తె శ్రీమతి సంగీత ఆడిబాయి ప్రసంగిస్తూ కుటుంబ జీవితం ఆర్థిక, సాంఘిక రంగాలలో పురోగమించడానికి కుటుంబ నియంత్రణ విధానాన్ని అమలుపరచడం మిక్కిలి అవసరమన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ ఎస్. చెన్నారెడ్డి మహిళామండలి కృషిని ప్రశంసించారు.

సభాధ్యక్షులు శ్రీ కె. బుచ్చిరెడ్డి మంత్రికి, ఇతర అతిథులకు స్వాగతం చెప్పారు.

సర్దాపూర్ హైస్కూలులో 11వ తరగతికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 2

మెదక్ జిల్లా నారాయణఖేడ్ తాలూకా సర్దాపూర్ గ్రామం ఉన్నత పాఠశాలలో 11వ తరగతి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జగపతిరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ జాగారెడ్డి అధ్యక్షత వహించారు.

దుబ్బాక వంటాయతి సమితి అధ్యక్షుడు భూమన్న ప్రారెడ్డి, శ్రీ జగన్నాథరావు శ్రీ శివరావు శ్రీ జస్వంతులాల్ ముఖిజీ తాలూకాధ్యక్షుడు శ్రీ సోమేశ్వరరావు ప్రభృతులు ఈ సభలో ప్రసంగించారు.

రచయితల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 2

నవ్యసాహితి సమితి ఆధ్వర్యాన జూలై 30వ తేదీ సాయంత్రం పై. ఎం. సి. హాలులో శ్రీ వి. రామారావు అధ్యక్షతన రచయితల సమావేశం జరిగింది. డాక్టర్ శ్రీ పాద గోపాలకృష్ణమూర్తి అని బర్గకవిత్వం గురించి ప్రసంగించారు. భావం రంజింపజేసే శక్తికలిగిన వాడే ఏకవిత్వమైలా శోభిస్తుందని ఆయన చెప్పారు. శ్రీ కాళోజీ స్వీయ కవితాగానం చేశారు. మావనియుడైన దేవరకొండ బాలగంగాధర తిలక్ కు ఆయన జోహార్లు అర్పించారు.

నవ్యసాహితి సమితి తరపున కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు తిలక్ అశాలమరణానికి సంతాపతీర్మానం ప్రతిపాదిస్తూ కవితారంగంలో ఆయన ఉద్దీపించజేసిన విప్లవస్ఫురణను స్మరించారు.

ఈ సమావేశంలో శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి ప్రసంగించారు

శ్రీయుతులు మల్లవరపు విశ్వేశ్వరరావు, చివుకుల సీతారామశర్మ స్వీయ కవిత చదివారు

ప్రారంభంలో శ్రీ సాంబశివరావు సదస్యులను ఆహ్వానిస్తూ, నవలికల పోటీ గడువును సెప్టెంబర్ నెలాఖరువరకు పొడిగించినట్లు చెప్పారు.

పత్రికా స్వేచ్ఛ

ప్రెస్ కార్మికుల వేతనాల హెచ్చింపుకై ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 2

ప్రెస్ కార్మికుల కనీస వేతనాలు నిర్ణయించడానికై ప్రభుత్వం నియమించిన సంఘానికి సమర్పించే మెమొరాండమును పరిశీలించడానికై నగరంలోని ప్రింటింగ్ ప్రెస్ కార్మికుల సమావేశం గత శనివారం జరిగింది. ఇక్కడ బూరుగు మహాదేవ్ హాలులో జరిగినది.

ఈ సమావేశానికి శ్రీ వి. రాములు అధ్యక్షత వహించారు.

ఈ కనీస వేతనాల సంఘంలో ఎ. పి. టి. యు. సి. ప్రతినిధి డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ ఇతర పరిశ్రమలలో పనిచేసే కార్మికులతో పోలిస్తే ప్రెస్ కార్మికుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నవని అన్నారు.

కనీస వేతనాల వ్యవహారాలపై ప్రభుత్వం నియమించిన సలహా సంఘం అధ్యక్షుడు శ్రీ కె.యల్ మహేంద్ర ప్రసంగిస్తూ ముద్రణ పరిశ్రమలో కార్మికుల జీవన పరిస్థితులు శోచనీయంగా ఉన్నాయనీ యజమానులు కార్మికుల శ్రమఫలితాన్ని వివరితంగా దోచుకుంటున్నారనీ, నిర్బంధంగా అమలు జరపవలసిన ఫ్యాక్టరీల చట్టం, పాస్పీ చట్టాన్ని కూడా అమలు జరపడంలేదని అన్నారు

కనీస వేతనాలకై ప్రెస్ కామ్‌గార్ యూనియన్ కార్యకర్తలు జరుగుతూన్న పోరాటాన్ని ఎ. పి. టి. యు. సి అన్ని విధాలా సమర్థించగలదని ఆయన అన్నారు.

కనీస వేతనాల సంఘానికి సమర్పించనున్న మెమొరాండం ప్రతిని కామ్‌గారీ యూనియన్ కార్యదర్శి శ్రీ పి. టి. రెడ్డి చదివి వినిపించారు.

ముద్రణ పరిశ్రమలో కార్మికుల జీతాలు చాలా తక్కువగా ఉన్నాయనీ, పనులు కాని కార్మికులకు 16 రూపాయలనుండి 86 రూపాయల మధ్య వేతనం లభిస్తున్నదనీ, నిపుణులయిన కార్మికులకు 50 రూపాయల నుండి 80 రూపాయలవరకు వేతనం చెల్లిస్తున్నారనీ లిథోప్రెస్సులలో కార్మికుల పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా ఉన్నదనీ చదివారు. అయినప్పటికీ ఈ కార్మికులకు కనీసవేతనం ఇవ్వడంలేదని శ్రీ పి. టి. రెడ్డి చెప్పారు.

సుదీర్ఘమైన చర్చ అనంతరం మెమొరాండమును సమావేశం ఆమోదించినది.

అధిక ధరలను అరికట్టడంలో పోయినందుకు ప్రభుత్వ ఆర్థిక విధానాలను నిరసిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు

దుకాణాల చట్టం అమలు. ఇంకా ప్రారంభించబడనందుకు ఒక తీర్మానంలో ఆందోళన తెలియజేసారు.

కార్మికులకు సంబంధించిన చట్టాలను కట్టుదిట్టంగా అమలు జరిపేటట్లు కార్మికశాఖ చూడాలని ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

రచయితల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 2

నవ్యసాహితి సమితి ఆధ్వర్యాన జూలై 30వ తేదీ సాయంత్రం పై. ఎం. సి. హాలులో శ్రీ వి. వి. రామారావు అధ్యక్షతన రచయితల సమావేశం జరిగింది. డాక్టర్ శ్రీ పాద గోపాలకృష్ణమూర్తి అని బర్గకవిత్వం గురించి ప్రసంగించారు. భావం రంజింపజేసే శక్తికలిగిన వాడే ఏకవిత్వమైలా శోభిస్తుందని ఆయన చెప్పారు. శ్రీ కాళోజీ స్వీయ కవితాగానం చేశారు. మావనియుడైన దేవరకొండ బాలగంగాధర తిలక్ కు ఆయన జోహార్లు అర్పించారు.

నవ్యసాహితి సమితి తరపున కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు తిలక్ అశాలమరణానికి సంతాపతీర్మానం ప్రతిపాదిస్తూ కవితారంగంలో ఆయన ఉద్దీపించజేసిన విప్లవస్ఫురణను స్మరించారు.

ఈ సమావేశంలో శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి ప్రసంగించారు

శ్రీయుతులు మల్లవరపు విశ్వేశ్వరరావు, చివుకుల సీతారామశర్మ స్వీయ కవిత చదివారు

ప్రారంభంలో శ్రీ సాంబశివరావు సదస్యులను ఆహ్వానిస్తూ, నవలికల పోటీ గడువును సెప్టెంబర్ నెలాఖరువరకు పొడిగించినట్లు చెప్పారు.

జనరల్ ఎన్నికలలో పంజాబీ సూబా నుండి అకాలీల పోటీ

సంత్ ఫతేసింగ్ వివరణ

బొంబాయి, ఆగస్టు 2 యుఎన్ఐ

వచ్చే జనరల్ ఎన్నికలలో శిరోమణి అకాలీదళ్ పంజాబీసూబా నుండి స్వతంత్రంగా పోటీచేస్తుందని అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ నిన్న ఇక్కడ వెల్లడించారు. తన పార్టీ ఇతర పార్టీలతో ఎన్నికల పొత్తు కుదుర్చుకోవే అవకాశం లేదని కూడా చెప్పలేని ఈ విషయంలో ఏ పార్టీతోను సంప్రదింపులు జరుపలేదని ఆయన చెప్పారు. ప్రస్తుత పరిస్థితులు ఎన్నికలపొత్తు గురించి చర్చించడానికి అనుమయమని శ్రీసంత్ తెలిపారు. పంజాబ్‌లో ప్రధాన ప్రతిపక్షంగల వర్గమేనని తర్వాతనే కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెర్కొనవాలని ఆయనఅన్నారు పంజాబీ సూబా ఏర్పాటైన తర్వాత మాస్టర్ తారాసింగ్ బలం క్షీణించిందని ఆయన రాజకీయంగా వెనుకపడిపోయారని సంత్ ఫతేసింగ్ ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు మాస్టర్ తారాసింగ్‌కు లూధియానా పట్టణంలో చెప్పుకోతగినంతగా ఉన్న దళిత గ్రామీణ ప్రాంతాలలో ఆయనకువలుకు పడివున్నట్టు తాను భావిస్తున్నట్టు శ్రీ సంత్ చెప్పారు. పంజాబీసూబాకు సరిహద్దుల నిర్ణయం జరుగవలసివున్నదన్నారు.

చుభ్యపెన్నేరుప్రాజెక్టుకు నీటి సరఫరా

అనంతపురం, ఆగస్టు 2

జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. జానకయ్యరావు నిన్నటి రోజున పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తుంగభద్ర ఎగువ కాలువగుండా ప్రవహించిన నీరు అనంతపురం జిల్లా సరిహద్దులను దాటి పెదవి తెలియుచేశారు సుభ్య పెన్నేరు ప్రాజెక్టు డ్యాముకు ఈనెల 6వ తేదీన నీరు చేరుకోగలదని తెలియజేశారు. సాగుకు నిర్ణయం చేసిన భూములకు నీరు పదిలకాలపునకు తెలియజేశారు.

పెన్నేరు ఇరు ప్రక్కలనున్న పంటకాలువల పాగుద్వారాలకు కూడా రెండు మూడు సంవత్సరాలు నీరు సరఫరాచానికి సిద్ధమేనని, అయితే ప్రాజెక్టు భూములకు చెల్లించే కిస్తు చెలించవలసి వుంటుందని తెలియజేశారు. కాళ్వలగా నీరు సరఫరాచానికి పంటకాలువ భూములను లోతుగా తవ్వవలసి వుంటుందని అన్నారు. ప్రస్తుతం సిరుదాముల నిర్మాణం జరుగుతుంది కాబట్టి రెండు మూడు సంవత్సరాలు సరఫరాచానికి అభ్యంతరం ముందదని అన్నారు.

దక్షిణాఫ్రికాలో భారీ ఎత్తున మరణ దండనలు

జోహాన్నెస్‌బర్గ్, ఆగస్టు 1 (ఎ పి)

గత రెండు దశాబ్దాలలో దక్షిణాఫ్రికా న్యాయస్థానాలు పురుష నేరస్థులకు సుమారు పదిలక్షల కొరడా దెబ్బల శిక్షలు విధించాయి.

ఈ కాలంలోనే సుమారు 1200 మంది ప్రిటోరియా సెంట్రల్ జైలులో మరణించారు. విరిలో అత్యధిక సంఖ్యాకులు అప్పిలు ఒక్కొక్క రోజున 17 మందికి కూడా ఉరితీశారు

ఈ వివరాలన్నీ దక్షిణాఫ్రికా జైళ్ళశాఖ తెలియజేసింది

ఈ 20 సంవత్సరాలలో శారీరకంగా హింసించడం మరణదండన విధించడం కొనసాగుతూనే వుంటాయి. న్యాయాధిపతులకు, రాజకీయ వేత్తలకు మధ్యతరగతులకూ తీవ్రమైన ఆందోళన కలుగజేస్తుంది.

ఈ వివరాలకు విరుద్ధంగా తెలివైన పార్టీ మెంబరులోని ఒకే ఒక ప్రతినిధి ప్రోగ్రెస్ పార్టీ సభ్యుడు హెలెన్ సూజేమన్ మరణదండనను రద్దు చేయాలని ఒక బిల్లును ప్రవేశపెట్టడానికి సిద్ధపడుతున్నారు.

రేషన్ దుకాణాలలో సరఫరాచేసే బియ్యంలో కత్తి

రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఆగస్టు 1 పిటిఐ

రేషన్ దుకాణాలద్వారా సరఫరా చేస్తున్న బియ్యం, గోరుమలు పరిశుభ్రంగా ఉండటంలేదనీ వచ్చిన ఫిర్యాదులను పరిశీలించగలమని ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ గోవిందమీనన్ నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు.

గత మేనెలలో పెలలో బాగా కోరుమలు సరఫరాచేసారని కొన్ని ఫిర్యాదులు వచ్చాయని మంత్రి చెప్పగా రేషన్ దుకాణాలలో అమ్మేబియ్యంలో ఊక, రెడ్డలు, రాళ్ళు కత్తిరిస్తున్నారని సభ్యులు చెప్పారు

కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి సీతాయాదవ్ మంత్రికి కత్తి బియ్యం మచ్చుచూపించారు

ఒకవేళ పొరపాటున కత్తి ఉన్న ఆహారధాన్యాలను తమకు సరఫరా చేసినప్పటికి దానిని ప్రజలకు సరఫరా చేయవద్దని రేషన్ దుకాణాల యజమానులకు ఆదేశాలిచ్చామనీ ఆహారధాన్యాల తనిఖీ విషయంలో గట్టిగా వ్యవహరించాలని అధికారులకు ఉత్తర్వులు జారీచేసామనీ మంత్రి చెప్పారు.

ధాన్యం వర్తకుల సంఘం ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 2

ఇటీవల ఇక్కడ జరిగిన రాష్ట్ర ధాన్యం వర్తకుల సంఘం ఎన్నికలలో ఈ దిగువ పేర్కొనినవారు ఎన్నికైనారు కోమటాడి సీతయ్యగుప్త అధ్యక్షులు. మోహన్‌లాల్ వ్యాస్ కల్లు సూర్యనారాయణగుప్త ఉపాధ్యక్షులు. సత్యనారాయణగుప్త ప్రధాన కార్యదర్శి. దడువాయి నరసింగరావు సంయుక్త కార్యదర్శి. మహావీర్ ప్రసాద్ కోశాధికారి.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు వాయిదాపడే సూచన

ఉన్నతస్థాయిన పరిశీలన సాగుతున్నట్టు కేంద్ర ఇరిగేషన్ మంత్రి వెల్లడి

కలకత్తా, ఆగస్టు 2 (యు.ఎన్.ఐ) రూపాయిపులువ తగ్గించువల్ల, విదేశ మారక ద్రవ్యం పొదుపుచేయడంవల్ల తెచ్చుకోవలసిన పనులు విలువ పెరుగుదలవల్ల కేంద్రంవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టులనుగురించి చిరువున పరిశీలన జరుపుతున్నట్టు కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ నిన్న వెల్లడిచేసారు.

దేశంలో అందుబాటులోనున్న వస్తువులతోనే ప్రాజెక్టుల నిర్మాణం సాగించడానికిగాను అందుకు అనుగుణంగా ప్రాజెక్టులను రూపొందించినట్టు ఆయన తెలిపారు

ఉన్నత స్థాయి పరిశీలన పూర్తి అయిన తర్వాత తన మంత్రిత్వశాఖ ఈ విషయంలో తుదినిర్ణయం గైకొనగలదని శ్రీ ఫక్రుద్దీన్ గౌహతి నుండి ఢిల్లీ వెళ్లుతూ దమ్ దమ్ విమానాశ్రయంలో పత్రికావిలేకరులతో అన్నారు.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు కావలసిన యంత్రాలు మనదేశంలో కాలువగల ప్రజాశక్తి అభరుసాటికి లభించగలవని ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు ఆ యంత్రాలు మనదేశంలో నిర్మించుటగల స్థితి వచ్చేదాకా కొన్ని ప్రాజెక్టులను కాయిదా వేసుకోవలసి రావచ్చునని ఆయన సూచించారు.

చేవెళ్ళ తాలూకాలో సహాయక చర్యలకై అభ్యర్థన

కొత్తపేట, ఆగస్టు 2

చేవెళ్ళ తాలూకాలోని కొత్తపల్లి మొదలైన ఇరవై గ్రామాలలో నిర్వహించిన పామాయిల్ పరిస్థితిని పత్రికావారు కూడా తమ ప్రజల ఆకలిబాధల్ని వివరిస్తూ హైదరాబాదు జిల్లా కలెక్టర్ కు ఇటీవల శ్రీ యం. చెన్నయ్య పరిషద్గ్రామ ప్రజలు ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు.

ప్రభుత్వాధికారులు వెంటనే ఈ గ్రామం సందర్శించి పరిస్థితులను పరిశీలించి సహాయకచర్యలు జరపాలని ఈ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. కౌకడిపోలు గ్రామానికి ఒకటి పంపున నీళ్ళాటు చేయించాలి. కిరసనాయిల్ సక్రమంగా పంపిణీ చేయించాలని. మిగతా పద్ధతిని పైనుతులకు పశుగ్రాసం ఇప్పించాలని రుణములను బ్లాక్ మార్కెట్ చేసే వర్తకులపై కఠినచర్యలు తీసుకోవాలనీ, అవిపన్ను రద్దుచేయించాలని విజ్ఞప్తి చేశారు.

దేవరకొండలో అక్రమ తూకపు రాళ్లు

అయ్యా!

దేవరకొండతాలూకా కేంద్రములో ప్రతి ఆదివారం సంతజరుగుతుంది పరిసర గ్రామములనుండి ప్రజలు సరుకులు కొనుటకై వస్తుంటారు ఇక్కడ పంతలోని వర్తకులు అక్రమ తూకములతో అమాయక ప్రజలు, లక్షాదీలను మోసము చేయుచున్నారు. కావున ప్రభుత్వము వారు ఈ విషయములో తగినచర్య తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

దేవరకొండ

కె రామలింగయ్య
కార్యదర్శి
యువజన సంఘం

ప్రజావాణి

సంస్కృత అధ్యాపకుల ఇక్కట్లు

అయ్యా!

సామాన్యుడు మొదలుకొని మహామహుని వరకు దబ్బులేకుండా జీవితం గడపడం సాధ్యంకాదు. అదివల్లనే ప్రజలు జీవనోపాధికై అనేక రకాల వృత్తులు అవలంబిస్తారు. జీవయాత్ర గడపడానికి ఆహారం ఆవశ్యకతలేనివారు ఉండరు జీవన పావనమైన వృత్తులలో అధ్యాపక వృత్తిఒకటి, దేశస్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశభాషలన్నిటికీ సమాన ప్రతిపత్తి లభించడానికి పరిశ్రమ పూనుకొన్నది సంస్కృత భాషకుకూడా సముచితమైన ప్రోత్సాహం లభించింది సంస్కృత పాఠశాలలు పెరగకపోయినప్పటికీ వాటి క్రమ నిర్వహణకై అలమాయిషీ నిమిత్తం సంస్కృత కౌన్సిల్ ఏర్పాటైంది సంస్కృత భాషలో పాండిత్యంగల వృద్ధులకు దిగ్గజాలు లేకపోయినప్పటికీ పండితులుగా పరిగణించి పాఠశాలల్లో నియమించారు. పాఠశాలల సంఖ్య పెరిగింది. అధ్యాపకులకు వేతనాలు లభించాయి. కౌన్సిల్ ప్రశంసనీయమైన కృషిచేసింది.

కాని 1960 నుండి పాఠశాలల కృషి క్షీణించి. ఉపాధ్యాయుల స్థితి దయనీయంగా పరిణమించింది. వారికి రెండు నెలలకొకసారిగూడ వేతనాలు లభించడంలేదు. కౌన్సిల్ కార్యకలాపాలలో ఏర్పడిన మాంద్యంవల్ల ఉపాధ్యాయుల కష్టాలు అలకించేవారు లేరు. వారు పెక్కు కడగండ్లు అనుభవించక తప్పడంలేదు. అధ్యాపకులకు ఇవ్వవలసిన జీతాల బకాయిల విషయమై పర్యవేక్షణలేకపోవడానికి ప్రతి పాఠశాలకు ఒక కమిటిని నియమించాలి. సక్రమంగా సంస్కృత విద్యాబోధన జరగడానికి దోహదం కలిగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇతర పాఠశాలల్లోని ఉపాధ్యాయుల వేతనాల స్కేళ్లు నిర్ణయించినట్లుగా సంస్కృతాధ్యాపకులకు గ్రేడులు నిర్ణయించాలి వేములవాడ

నెమలి కృష్ణమూర్తి
హరిదాస్

* * *

ఘనపురం పాఠశాల

అయ్యా!

మఠకేళ్వరానికి సుమారు రెండు మైళ్ళ దూరములో ఉన్న ఘనపురం గ్రామంలో బేసిక్ పాఠశాల (8 వ తరగతి వరకు) ఉన్నది. ఆ పాఠశాల నడుపుటకై ఒకే ఒక ఉపాధ్యాయుడు ఉండిరి. ఆ ఉపాధ్యాయుడుకూడా ఒక సంవత్సరం క్రితం "ట్రైనింగ్"కు వెళ్ళియుండిరి. ఇంతవరకు అతని స్థలములో ఏ ఉపాధ్యాయులుకూడా రాలేదు. ఆ పాఠశాలలో ఉన్న బాల బాలికల సంఖ్య సుమారు 60 అనగా ఒక సంవత్సరం నుండి ఈ విద్యార్థుడు చదువు మానివేసి అనేక నష్ట కష్టములకు గురి అవుతున్నారు. ఈ విషయములో పై అధికారులు తగిన చర్యలు తీసుకొనగలరని ప్రార్థిస్తున్నాను.

ఘనపురం. పి. సాంబయ్య.

* * * *

చాంద్ మియ

ఒంగోలులో వర్తకుల హర్తాళ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 2

ఒంగోలు అదనపు మునసబు మేజస్ట్రేట్ ఇటీవల అహార కల్తీని రోధ చట్టంక్రింద ముగురు వర్తకులకు శిక్షలు విధించారని వేడిక్కడకు అభిచార సమాచారం అందింది. ముగ్గురు వర్తకులకు తొమ్మిది నెలల రోపున జైలు శిక్ష 200రూపాయలు జరిమానా విధించారు ఈ శిక్షలవల్ల నిరసనగా నిన్నటినుండి పదిరోజులపాటు హర్తాళ్ జరపాలని ఒంగోలు టౌన్ వర్తకులు. నిర్ణయించారు పట్టణంలోని 75 దుకాణాలను, హోటళ్ళను నిన్న వేడు మూసివేసారు.

వరంగల్ లోని ఒక వర్తకుడు కొన్ని రకాల విత్తులను అమ్మకంచేసి దాచి పెట్టినందుకు వరంగల్ మేజస్ట్రేట్ వంద రూపాయలు జరిమానా విధించారు.

రోటరీ క్లబ్ లక్ష్యాల సాధనకు కృషి

రోటరీ గవర్నర్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 2

రోటరీ క్లబ్ లక్ష్యాల సాధనకు, అమెరికాలోని డెన్వార్ లో ఇటీవల జరిగిన రోటరీ అంతర్జాతీయ మహాసభలో ప్రతిపాదించిన దేశ మాతృ కార్యక్రమం అమలుకు కృషి చేయాలని రోటరీ గవర్నర్ శ్రీ ఎస్ రామచందర్ సభ్యులకు విజ్ఞప్తి చేసారు

వేడు పెర్సిహోటల్ లో జరిగిన సిటీ దరాబాద్ రోటరీ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రామచందర్ డెన్వార్ మహాసభ విశేషాలను తన అనుభవాలను సభ్యులకు వివరించారు.

హైదరాబాద్-సికిందరాబాద్ జంటనగరాలలో వున్న

టెలిఫోన్ చందాదార్లు

దయచేసి టెలిఫోన్ బిల్లుల వెనుక ముద్రించిన ఉపదేశాలను, ప్రస్తుత టెలిఫోన్ డైరెక్టరీలోని XIX పేజీలో వున్న ఉపదేశాలను చూసి షెడ్యూలులో చూపిన గడువు తేదీలనాటికి బిల్లులు మీకు ముట్టినది లేనిదీ నిర్ధారణ చేసుకోండి.

ఇబ్బంది కలగకుండా వుండటానికి బిల్లులను గడువు తేదీనాటికల్లా చెల్లించండి.

మీకు ఇంకా ఉత్తమంగా సేవచేయడానికి మాకు సహాయపడండి.

కె. ఎల్. రెడ్డి
డిస్ట్రిక్ట్ మేనేజర్
టెలిఫోన్స్

వేలము ప్రకటన

బాగర్ కర్నూలుడివిజన్ 1966-67 సంవత్సరమునకు సంబంధించిన పేరుకు కోపులు 1966వ, సంవత్సరము ఆగస్టు నెల 12వ, తేదీ శుక్రవారం రోజు ఉదయము 11 గంటలకు, బాగర్ కర్నూలు డివిజను అటవీ శాఖాధికారి, కార్యాలయావరణములో, బాగర్ కర్నూలు డివిజను అటవీ శాఖాధికారికే గాని, వారి ప్రతినిధికేగాని వేలము వేయబడును.

ఇతర వివరములు, వేలము నోటీసుద్వారా వెల్లడింపబడినవి. అవసరమునుబట్టి బాగర్ కర్నూలు డివిజన్ అటవీశాఖాధికారినిగాని, వారి రేంజి ఆఫీసర్లను గాని ఆఫీసుఉన్న రోజులలో కార్యాలయ సమయములో తెలిసికొని వివరములు తెలుసుకోవచ్చు.

సం. జె. వెంకటయ్య
డివిజనల్ అటవీ శాఖాధికారి
బాగర్ కర్నూలు
మహబూబ్‌నగర్ జిల్లా

ది నిజామాబాదు డన్‌లప్ టైరు డీలర్సు అసోసిఏషన్

ప్రకటన

డన్‌లప్ సైకిల్ టైర్లు, ట్యూబులకు ఎక్కువగా వెల్లించకండి.

డన్‌లప్ సైకిల్ టైర్లు ట్యూబులు ఉపయోగించే వారందరు వాటి ధరలు దిగువ విధంగా వుంటాయని గమనించమని కోరుచున్నాము.

డన్‌లప్ రోడ్‌స్టార్ టైరు రు. 6-84 ట్యూబు రు. 2-93
టెక్సు డన్‌లప్ టైరు రు. 5-69 ట్యూబు రు. 2-67
టెక్సు డన్‌లప్ రిబా టైరు రు. 8-18

అమ్మకపన్ను, స్థానిక పన్నులు అదనం,అనుమతి పొందిన దిగువ ఉన్న డన్‌లప్ సైకిల్ డీలర్లవద్ద మీ సైకిలుతోను మున్సిపాలిటి టెక్సు టోకన్ రశీదు తోను వెళ్ళి మీకు కావలసినది తీసుకొండి (స్టాకు ఉన్నంతవరకు)

1. చందూరీ శివయ్య, గాంధిగంజ్ రోడ్డు, నిజామాబాదు.
2. ఆర్. బాలాయిత, పెద్దబజారు, నిజామాబాదు.
3. కోండా వీరన్న వర్తములు, గాంధిచౌకు,నిజామాబాదు
4. బాకెట్టి గంగాకాంగుప్తా, స్టేషన్ రోడ్డు, నిజామాబాదు.
5. వి విశ్వనాథంగుప్తా, స్టేషన్ రోడ్డు, నిజామాబాదు.

(R-3827)

ప్రకటన

హైదరాబాద్ నర్సింగ్ కళాశాలలో బి. ఎస్. సి. (నర్సింగ్) కోర్సు

అభ్యర్థిమలకు ప్రవేశము

1966 ఆగస్టు నెలలో ప్రారంభంఅవుతున్న బి.ఎస్.సి. (నర్సింగ్) మొదటి సంవత్సరం కోర్సులో చేరదానికి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాలకు చెందిన అభ్యర్థిమలకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చును.

బి.ఎస్.సి. (నర్సింగ్)కోర్సులో అవివాహితులుగాని, భర్త మరణించినట్టి స్త్రీలుగాని చేరవచ్చు. పిల్లలుఉండి, భర్త మరణించిన సందర్భాలలో, పిల్లలకు తగు ఇతర సౌకర్యాలు జరిగినట్లయితే అట్టి స్త్రీలను కూడా కోర్సులో చేర్చుకునే విషయం పరిశీలించవచ్చు.

మ్యాట్రిక్యులేషన్ (మట్రిక్యులేషన్ హైయ్యర్ సెకండరీ) లేక సీనియర్ యూనివర్సిటి లేక దీనికి సమానమైన ఇతర పరీక్షలలో (బయలాజికల్, ఫిజికల్ సైన్సెస్ అప్లైడ్‌గా కలిగిఉండి) ఉత్తీర్ణులై ఉండటం ఈ కోర్సుకు కావలసిన కనీస విద్యార్హత.

కోర్సులో చేరదలచిన సంవత్సరం అక్టోబరు నెల ఒకటవ తేదీ నాటికి అభ్యర్థి మలకు 16సంవత్సరాలకు తక్కువకాకుండా, 26సంవత్సరాలకు ఎక్కువకాకుండా వయస్సు ఉండటం అవసరం.

"ప్రిన్సిపాల్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, పోనాతీగూడా, హైదరాబాద్-4 చిరునామాకు ఒక రూపాయి వంచించి ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారాలు పొందవచ్చు. జిల్లాలోని అభ్యర్థులకు ఒక రూపాయిని మనిఆర్డరు ద్వారాగాని, పోస్టల్ ఆర్డర్ ద్వారాగాని పంపించి ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారాలు తెప్పించుకొనవచ్చు. ప్రాస్ చేసిన పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు.

మొత్తం సీట్లలో 25శాతం వెనుకబడిన తరగతులకు రిజర్వు చేయడమైనది. పరిహేసు మంది అభ్యర్థులను స్టైపండ్ చెల్లించేరీతిలో చేర్చుకొనడం జరుగుతుంది. రాబుగు సంవత్సరాలకోర్సు కాలంలోగా మొదటి సంవత్సరం 70 రూపాయల వంతున, రెండవ సంవత్సరం 80రూపాయల వంతున, మూడవ సంవత్సరం 90 రూపాయల వంతున, నాలుగవ సంవత్సరం 100 రూపాయల వంతున నెలవారి స్టైపండ్ లభిస్తుంది. స్టైపండ్ తీసుకునే అభ్యర్థిమలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు చేయగలమని బాండు పై సంతకం చేయవలసి ఉంటుంది.

నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ కార్యాలయంలో 9-8-66 తేదీ వరకు దరఖాస్తుఫారాలు ఇస్తారు. 10-8-66 తేదీ సాయంత్రం 4 గంటలవరకు అప్లికేషన్ ఫారాలు స్వీకరిస్తారు.

ఇదివరకే దరఖాస్తులు సమర్పించినవారు మరోసారి దరఖాస్తులు ఇవ్వనవసరంలేదు. ఐతే 10-8-1966 తేదీ దాటుగాని, అంతకుముందేగాని ప్రిన్సిపాల్ కు చేరేటట్టు సాంఘిక హోదాసూచించిన సర్టిఫికేట్ లు పంపటంమటుకు అవసరం.

టి. హెచ్. ఎ. ఖాన్
ప్రిన్సిపాల్,
కాలేజి ఆఫ్ నర్సింగ్, హైదరాబాద్-ఎ. పి.

వాణిజ్యభూమి

బొంబాయి స్టాక్ మార్కెట్ లో తాతాస్టీల్ పెర్లధర పెరుగుదల

బొంబాయి, ఆగస్టు 2

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో స్టీల్ కంపెనీషేర్లు, సెంచరిమిల్స్ షేర్లధరలు పెరగడంతో కొత్తకాలాలు పెరుగుదల ధోరణిలో ఉన్నాయి.

హెచ్చుస్థాయిలో ప్రారంభమైన ధరలు క్రమేణా మరింత పెరుగుదల చూపాయి. ముగింపువేళకు ఈ పెరుగుదల ధోరణి నిలిచిపోయినా మొత్తంమీద నేటి ముగింపు ధరలు క్రిందటి ముగింపు ధరల స్థాయికి హెచ్చులోనే ఉన్నాయి.

స్టీల్స్‌లో కాశా అర్డినరి వాటాల ధర మూడు రూపాయిలు పెరిగి 160-50 వద్ద ముగియగా ఇండియన్ ఐరన్స్ వాటాలధర 29.85కి పెరిగింది.

చెక్ స్టయిల్స్‌లో సెంచరిమిల్స్ వాటాలధర 8-50 పెరిగి 553-00 వద్ద, స్టాండర్డ్ కాలుగు రూపాయిలు పెరిగి 396-00 వద్ద కోహినూర్ ఒక పాయింటు పెరిగి 235-50 వద్ద ముగియగా స్వదేశీ మిల్స్ వాటాలధర ఒక పాయింటు తగ్గి 169-00 వద్ద ముగిసింది. బొంబాయి డైయింగ్స్ వాటాల ధర స్వల్పంగా పెరిగి 59-50 వద్ద ముగిసింది.

మిశ్రమ జాబితాలో కాశా ఇండనీరింగ్స్ వాటాల ధర 3-50 పెరిగి 246-50 వద్ద. అపోసిడియో కెడ్ సిమెంట్స్ వాటాల ధర 1-50 పెరిగి 161-50 వద్ద. బేలాపూర్ సుగర్స్ 2-00 పెరిగి 210-00 వద్ద ప్రిమియర్ ఆటో 1-00 పెరిగి 79-50 వద్ద ముగియగా గ్వాలియర్ రేయాన్స్ 27.00కి, కాశా కెమికల్స్ 20-84కి, సిండియా స్టీమ్ 13-72కి హిందుస్తాన్ మోటార్స్ 17-28కి పెరిగాయి. వోల్టాస్ 206-00, ప్రిమియర్ కేబ్ స్ట్రిక్షన్ 218-00, శేషనల్ రేయాన్స్ 486-00, బొంబాయి బర్మా ఎక్స్‌డివిడెండ్)53-70(డివిడెండ్ 0-94) కాశా ఆయిల్స్ (ఎక్స్‌డివిడెండ్) 49-75.

ముగింపు ధరలు (ఆగస్టు 2)

స్టీల్స్:- కాశా అర్డినరి 160-50, ఇండియన్ ఐరన్స్ 29-85.

చెక్ స్టయిల్స్:- బొంబాయి డెయింగ్ 59-40, సెంట్రల్ ఇండియా 49-00, సెంచరి 553-00, ఇండియా యునైటెడ్ అర్డినరి 4-49,ఇండియా యునైటెడ్ డిఫర్డ్ 0-70,కోహినూర్ 235-50, స్టాండర్డ్ 396-00, స్వదేశీ 169-00.

మిశ్రమ జాబితా:-అపోసిడియోకెడ్ సిమెంట్ కంపెనీ 161-50. బేలాపూర్ సుగర్ 176-00. బొంబాయి బర్మా (పాతది) 53-70 బొంబాయి పెట్రోల్ 1-24, ఇండియన్ కాపర్ 3-28, శేషనల్ రేయాన్స్ 486-00, హిందుస్తాన్ మోటార్స్17-28, ప్రిమియర్ కేబ్ స్ట్రిక్షన్218-00,ప్రిమియర్ ఆటో 79-50, సిండియా స్టీమ్ 13-72 కాశా కెమికల్ 20-84, కాశాలోలో మోటర్ 246-50. వోల్టాస్ 206-00, ముకుంద్ ఐరన్ 14-12, ఖటాన్ 145-00, కాశామిల్స్ 35-75, ఒరిస్సాసిమెంట్ 11-92, శివరాజ్‌పూర్ 17-00, కాశా ఆయిల్స్ 49-75. వాల్‌చంద్ నగర్ 135-50, విమ్‌కో 198-00.

ప్రత్తి మార్కెట్

బొంబాయి, ఆగస్టు 2

నేడు బొంబాయి ప్రత్తి కాయిదా మార్కెట్ లో వ్యాపారం ఏమీ జరగలేదు.

వెండి, బంగారం ధరలు

బొంబాయి, ఆగస్టు 2

వెండి (999) 335-00, వెండి (916) 351-00, బంగారం 144-60, 14 క్యారట్ల బంగారం 84-50, పవరను 117-00.

యూనిట్ రేటు

బొంబాయి ఆగస్టు 2

రేపటినోటిఫైన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు:-

అమ్మకపు రేటు 10-05.

తిరిగి కొనుగోలు రేటు 10-00.

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు, ఆగస్టు 2

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఏమీ జరగక అన్ని కంపెనీల వాటాల ధరలు క్రిందటి ముగింపుధరల స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపు ధరలు ఆగస్టు 1)

అర్డినరి వాటాల జాబితా:- టెక్స్ టైల్స్: ఆజంజాహిమిల్స్ 47-00 డి. బి. ఆర్. మిల్స్ 72-50, ఎమ్. ఎస్, కె. 1-37, సిరిసిల్క్ 6-37, ఉస్మాన్ షాహిమిల్స్ 35-00, సూర్యలక్ష్మి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 10-00, పెన్‌గన్ టెక్స్ టైల్స్100-00 స్పిన్నింగ్ 7-50ఆంధ్రాబాంకస్ 100-00

పేపర్స్:- నిర్మూర్ పేపర్ 12-12 సుగర్స్:- నిజామ్‌సుగర్ 50-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ 16-00. కెమికల్ ఫెర్టిలైజర్స్7-37. ఆర్గానిక్ కెమికల్ అండ్ కంటిటిక్స్ 4-40 కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12,

మిశ్రమజాబితా:-

సింగరేణి కాలరీస్ 6-40, వజీర్ సుల్తాన్ 57-00 తుంగభద్రా ఇండస్ట్రీస్ 11-50, రోలర్ ఫ్లోర్ 5-75 హైదరాబాదుఅస్బెస్టాస్‌సిమెంట్స్53-00 హైదరాబాదు బాటరీస్ 12-00. వస్త్రసిమెంట్స్ 92-00. ఇండియన్ జెటాపేటర్స్ 98-50 ఇండియన్ డెటాపేటర్స్ కొంతభాగంచెల్లించినది 50-00 ఆటోఫిన్ లిమిటెడ్ 45-00, ఉషా రిఫజిరేటర్ 10-00.

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్స్ 11-25, మోపెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రాఫౌండ్రి 10-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00 41/2శాతం(1974)88-00 41/4 శాతం (1970) 88-00, 4 1/4 శాతం (1972) 88-00 4 శాతం (1967) 94-00 (1968) 94-00, 4 శాతం (1969) 92-00. 4 శాతం (1971) 86-00, 5 1/2శాతం (1977) 93-00.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00: (1968) 97-00.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండు 4 1/4 శాతం (1970) 92-00 13/4 శాతం (1975)94-00 5 శాతం (1976) 98-00.

ఫిక్సెడ్ వాటాల జాబితా.-

నిజామ్ సుగర్స్ 5 శాతం 17-53. నిజామ్ సుగర్స్ 4 శాతం 14-02 సిర్పూర్ పేపర్ 6 శాతం 81-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 82-00 సిరిసిల్క్ 6 శాతం 125-00 వస్త్రసిమెంట్ 9.3 శాతం 92-55 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.8 శాతం 100-00 సూర్యలక్ష్మి కాటన్ 9 5శాతం 10-00, పెన్‌గన్ టెక్ స్టయిల్స్ 9.5 శాతం 100-00 ఆంధ్రా ఫౌండ్రి 9.5 శాతం10-00తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 10-00, విజయా స్పిన్నింగ్ 9.5 శాతం 100-00 ఆంధ్రా కాటన్ 9.3 శాతం 100-00.

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00, ఎస్.ఎస్. రైల్వే 6 శాతం 220-00.

నూనె గింజల ధర

హైదరాబాదు ఆగస్టు 1

రెడీధరలు:-

ఆముదాలు 160-00

ఆముదం 35-25

వేరుసెనగ గింజలు 197-00

వేరుసెనగ మూకు 51-00

వేరుసెనగ కేకు 50-50

బొంబాయి ఆగస్టు 2

ఆముదాలు (సెప్టెంబరు) ప్రారంభ ధర 124-50 ముగింపుధర 124-62.

వేరుసెనగ రెడి 117-50.

వేరుసెనగ మూకు రెడి 49-80

ఆవిసెలు (సెప్టెంబరు) 149-37.

బొంబాయిమార్కెట్

మంగళవారం, 2-8-1966

వెండి రెడి	357-00
లవంగాలు	360-00
పుదీన	96-00
పొదరపం	7200
కర్పూరం	25-00
మిరియాలు	249-00
కొబ్బరి నూకు	47-50

మూకెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	117-50
నిజాం	119-00
కోరమాండల్ రెడి	124-00
అవిసె చిన్నవి	87-00
అవిసె పెద్దవి రెడి	98-00
అవిసెనూకు రెడి	41-25
ఆముదాలు (మద్రాసీ)	75-40
ఆముదాలు పెద్దవి	73-00
వేరుసెనగ నూకు	49-30
ఆముదం (మొదటి)	33-50
ఆముదం(రెండవ)	33-50

ఇండియా మత ప్రమేయంలేని దేశమని అమెరికా ఒప్పుకోలు

మాక్నమారా ప్రకటన వ్యక్తిగతాభిప్రాయమేనని వాషింగ్టన్ వివరణ: స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (పి.టి.ఐ)

ఇటీవలి భారత-పాక్ సంఘర్షణనుమతయుద్ధంగా చిత్రిస్తూ అమెరికా రక్షణమంత్రి రాబర్ట్ మాక్నమారా చేసిన ప్రకటన పట్ల భారత ప్రభుత్వం అమెరికాకు తీవ్ర ఆక్షేపణ తెలిపింది.

విదేశ వ్యవహారాలశాఖమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో ప్రకటనచేస్తూ, ఈ ఆక్షేపణను పురస్కరించుకొని "భారతదేశం మతప్రమేయంలేని రాజ్యమనే మన అభిప్రాయాన్ని పూర్తిగా అంగీకరిస్తున్నట్లు అమెరికా హామీఇచ్చింది" అని అన్నారు.

మాక్నమారా వ్యక్తపరిచిన అభిప్రాయంపట్ల వివిధ పక్షాలకు చెందిన సభ్యులు నేడు సభలో ఆందోళన ప్రకటించారు. ఈ ప్రకటనలు ఉపసంహరించుకోవలసిందిగా అమెరికా రక్షణమంత్రిని కోరటం జరిగిందా అని శ్రీ భూపేశ్ గుప్త ప్రశ్నించారు.

మాక్నమారా ప్రకటన భారత ప్రభుత్వానికి విస్మయం కలిగించిందనీ, ఈ విషయమై వాషింగ్టన్ లోను, న్యూఢిల్లీలోను అమెరికన్ అధికారులకు ఆక్షేపణ తెలియచేయటం జరిగిందనీ శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

శ్రీ మాక్నమారా తన వ్యక్తిగతాభిప్రాయాలను ప్రకటించారనీ, అది అమెరికా ప్రభుత్వ అభిప్రాయాలు కావనీ, ఆ అధికారులు వివరించినట్లు కూడా శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు.

అమెరికా రక్షణ మంత్రివంటి "కార్యనాయకుడైన అధికారి" ఇట్టి ప్రకటన చేయటం ఎలా సంభవించిందని శ్రీ ఖులామ్ మీర్ ప్రశ్నించారు. శ్రీ అర్జున అరోరా: ఆయన అత్యంత కార్యభారహితుడు.

మాక్నమారా ప్రకటనపట్ల భారత ప్రభుత్వం మెజకవిధానాన్ని అవలంబించలేదనీ, ఆయన చెప్పినది పూర్తిగా అసత్యమనీ, వాస్తవానికి విరుద్ధమనీ అమెరికాకు స్పష్టంచేశామనీ శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు. తత్ఫలితంగా, భారతదేశం మతప్రమేయంలేని రాజ్యమనే మన అభిప్రాయాన్ని తాము పూర్తిగా అంగీకరిస్తున్నట్లు అమెరికా అధికార ప్రతినిధులు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు

అహమదాబాద్‌లో 35 మంది అరెస్టు

(1వ పేజీ తరువాయి)

సంస్థలకు సౌకర్యాలుకల్పించడంపట్ల నిరసనగా విదేశ నూనెకంపెనీల వద్ద ఈ నెల 15వ తేదీన పికెటింగ్ జరపాలని జనతాపరిషత్ నిర్ణయించినది.

ఈ నెల 8వ తేదీన 15వ తేదీన జరిపిన ఆందోళనలసందర్భంలో "హింసా చర్యలకు"తలపడి తద్వారా సోషలిస్టులు బల ప్రయోగం జరిపే పద్ధతిని చివరకు కాల్పులుజరిపే స్థితిని కల్పించడానికి ప్రతిపక్షపాయకులు కుట్ర పన్నారని అరోపిస్తూ పోలీసులు నేటి ఉదయం ఒక పత్రికాప్రకటన జారీచేసారు.

పెట్రోలు పంపులనూ, చమురు గిడ్డంగులనూ పేల్చివేయడానికి, పోలీసుపై దాడి జరపడానికికూడా పరిషత్ పథకాన్ని రూపొందించుకున్నదనే మరో అరోపణ చేయిస్తూ పోలీసులు నేటి మధ్యాహ్నం మరొక ప్రకటన జారీ చేశారు.

ఈ అరోపణలు కేవలం "నిరాధారమైన" వని ఖండిస్తూ పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ మనూభాయ్ షేచ్, పోలీసులు ఒక ప్రకటన చేసారు. ప్రజాఉద్యమాన్ని విచ్ఛిన్నంచేయడానికి ప్రభుత్వంగైకొన్న "ఫాసిస్టు" చర్యఅని ఆయన తమ ప్రకటనలో తీవ్రమైన నిరసనవ్యక్తం చేసారు.

పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ అహమ్మదాబాదు మేయరు శ్రీ దినకర్ మెహతాతో సహా 35 మంది జనతా పరిషత్ కార్యకర్తలను అరెస్టు చేసినందుకు నిరసనను ప్రకటిస్తూ గుజరాత్ పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ సిట్టర్ లాల్ షా, అహమ్మదాబాదు పి. ఎస్. పి. కార్యదర్శి శ్రీ యం. కె. మజ్వాలా నేడు ఒక సమస్త ప్రకటనను జారీచేశారు.

మృతవీరుల స్మారకదినం సక్రమంగా పాటించి ఆగస్టు 9వ తేదీన ప్రారంభించదలచిన సత్యాగ్రహ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఈ "నాయకులను" రాష్ట్రప్రభుత్వం అరెస్టు చేసిందని ఈ ప్రకటనలో విమర్శించారు.

కమ్యూనిస్టుల, వారి అనుయాయుల విధానంతోను కార్యక్రమంతోను, తమ పార్టీ మౌలికంగా వ్యతిరేకిస్తూందని పి. యస్. పి. నాయకులు ఈ ప్రకటనలో విశదీకరించారు.

"మృతవీరుల స్మారక దినం సమీపించ బోతూందనగా పరిషత్ నాయకులను అరెస్టుచేయడం" జుగుప్సాకరమైన చర్య అని ఈ పార్టీ విమర్శించింది

వల్లేరు విద్యార్థి సంఘం

కళ్లలు ఆగస్టు 2

కళ్లేరు విద్యార్థిసంఘము ఎన్నికలు ప్రధానోపాధ్యాయ అధ్యక్షతలో జరిగినవి.

1. అధ్యక్షుడుగా జి విఠల్ 2. ఉపాధ్యక్షుడుగా వి కూళయ్య. 3. కార్యదర్శిగా రాజులు 4.సహాయకార్యదర్శిగా యస. వాకాయణ 5. గేమ్సు కార్యదర్శిగా యం. రామస్వామి 6. ఎగ్జామినేషన్ సెక్రెటరీ యం. కార్తికస్వామి 7. లైబ్రరీ కార్యదర్శిగా కె. అన్నారావు ఎన్నికైనారు.



ఎస్సెలాను
సరసమైన ధరకే కొనండి
'112' స్టాండర్డ్ సైజు:
62 సై. * ప్రతిసెల్లు.
'113' మీడియమ్ సైజు:
55 సై. * ప్రతిసెల్లు.
* స్థానికపన్నులను మినహాయించి
చీకటిలో మీ చెరిరాదు
ఎస్సెలా బ్యాటరీస్ లిమిటెడ్

వైమానిక సిబ్బంది నియామకం

భారత వైమానికదళంలో వైమానిక సిబ్బంది నియామకం జరుగుతోంది. వయస్సు: ఎన్‌రోల్ మెంటు జరిగే నాటికి 17 నుంచి 20 సంవత్సరాల మధ్య వుండాలి. విద్యాయోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి. సాంకేతిక విద్యలలోనం సైన్సు లెక్కలు చదివి వుండాలి. శారీరకప్రమాణాలు: ఎత్తు 5 అ పైన ఛాతి 30" ఊపిరి తీసుకున్నప్పుడు 32" వుండాలి. బరువు 105 పౌన్లకు తక్కువ వుండరాదు. చూపు, వినికిడిశక్తి మామూలు ఆరోగ్యంగా వుండాలి. సెలెక్షను: రిక్రూటింగ్ ఆఫీసులో జరిగే పరీక్షలలో పాసయిన తర్వాత చేయబడును యోగ్యతలున్న అభ్యర్థులు తమ స్వంత ఖర్చుల పై ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు ఎయిర్ ఫోర్స్ స్టేషన్ బేగంపేటలో ప్రతి సోమవారం ఉదయం 7-30 గంటలకు దిగువ తెలిపిన ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావచ్చును.

1. విద్యార్థులు తెలిపే సర్టిఫికేటు మెట్రిక్ / ఎస్. ఎస్. ఎల్. సి/ ఎస్. ఎస్. సి 2.గత ఆరు మాసాల లోపున జారీచేయబడిన (గెజెటెడ్ ఆఫీసరు హెడ్ మాస్టరు లేక ప్రిన్సిపాలు సంతకం చేసిన పడవడి సర్టిఫికేటు. దిగువ తెలిపిన చోట్లలో కూడా ఇంటర్ వ్యూలు జరుగుతాయి.

1. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి కార్యాలయం, విశాఖపట్నం: ఆగస్టు 4, 5 తేదీలు ఉ. 8 గం.

2. ఎంపాయిమెంట్ ఎక్స్ఛేంజి కార్యాలయం, నెల్లూరు: ఆగస్టు 18 19 తేదీలు మ. 12.00 గం.

3. గవర్నమెంట్ హాయ్యర్ సెకండరీ స్కూలు, మచిలీపట్నం: ఆగస్టు 25 26 27 తేదీలు ఉ 10-30 గం.

పని పూర్తయ్యేంతవరకు పరీక్షలు ఇంటర్వ్యూ మెడికల్ పరీక్ష మొదలైన వాటికోసం అభ్యర్థులు సికింద్రాబాద్ బేగంపేటలో వాల్సు లేక ఐదురోజులపాటు వుండాల్సిఉంటుంది. భోజనవసతిసౌకర్యాన్ని వారికివారే చేసుకోవాలి. మొదటిరోజున వుండమన్న వారే మిగతా రోజులలో వుండాల్సి వుంటుంది.

(DA-1(85)/66

సాధ్యపడని వ్యాధులచే రక్తహీనులైన

స్త్రీ పురుషులకుశుభవార్త

1 దినమే 24 గంటలలో 24 .. బలమైన వ్యాధిగ్రస్తుడైన, తమ నశించిన శరీర ఆరోగ్యము తిరిగి పూర్వోన్నతశరీరము పొందవలెనన్న విశ్వ ఘనత కెక్కిన 24 సంవత్సరాల అనుభవము కల్గిన డాక్టర్ రాజాగారితోకలిసి సంతృప్తికర ఆరోగ్య జ్యోతి పొందండి. వ్యాధి ఏ కారణమువల్ల వచ్చినానరే వవుంపకత్వానికి హస్తగత్వానికి, నిద్ర స్థలనము, వీర్య స్థలనము అపుకర్తి మారుశాతం నమ్మకంతో చికిత్స పొందండి. నరముల బలహీనత (పైల్స్) ఒక వారములో నివారణ, ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు, జబ్బులు డా॥ రాజా శ్రద్ధతో పరిశీలించ గలరు. అత్యుత్తమమైన వైద్యసలహా నివ్వగలరు విజిటీతో కూడా చికిత్స జరుపబడును. అన్ని చికిత్సలు రహస్యముగా సంచరపడును.

బోటు:- ఏ మనుష్యుని శ్రేయాశరీరము పై తల్లని పూత పూయ యున్నచో అది నమ్మకముతో జాగు లేయబడును. స్త్రీ గుప్తవ్యాధి ఐదు రోజులలో మాత్రము జాగు చేయబడును.

మేనేజర్ రానా క్లినిక్
మై. యం. సి. ఏ. బస్ స్టాండు ఎదుట
నారాయణగూడ
హైదరాబాద్-A. P.

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత

45 సంవత్సరములఅనుభవముగలభారత దేశములోనేగాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంట్ రిజిష్టర్డు, మగవాండ్రుగాని ఆడవాండ్రు గాని గుప్తరోగముగలవారు డాక్టరుగారినిసంప్రదించిమొదటిసారి పరిక్రొత్త యౌవనము పొందండి డాక్టరుగారు అతుల రోగులను బాగు చేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడువనులవల్లనైన మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన, మరియు ఏ విధమువల్లనైన బలహీనము తగ్గినచోటల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా గుంచుకొనగలరు.

ముఖ్యవివరములు:- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తిలేకా, మీకు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్న యెడల మూత్రము యొక్క పరిశుభ్రమైన, పైత్య, దమ్ము, పరిధమైన మీకు సంతోషము లేకుండ బాగుగా చేయబడును. నరముల బలహీనత బిజిలిమిషన్ లతో చేయబడును. ఒకరోజు బాగుగా చేయబడును. సంప్రదింపు సమయము:-

ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్ : కుల్దీప్ మెడికల్ హాల్ (1947 స్థాపితము,

మొఘల్‌జాహిరోడ్. మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్ (ఏ. పి)

ఈ చిత్రమందున్న రైతు మీరేనా?

.... తప్పక అయివుండవచ్చు

ఎందుకనగా, చాలామట్టుకు, డీసెల్ ఎంజిన్‌లను ఉపయోగించే ప్రతి ఇద్దరు రైతులలో ఒక్కరు కిర్లోస్కర్ ఎంజిన్ కలిగియున్నారు.

కారణములు ప్రత్యక్షం.....

- మీ పొలములనుండి పంట ఉత్పత్తిని వృద్ధి పరచుటలో మీకు సహకరించును.
- దాని అంతర్భాగములను సులభంగా మార్చుకోవచ్చును.

భారత నౌకాదళం అభివృద్ధికి కృషి

రాజ్యసభలో రక్షణమంత్రి చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (పి.టి.ఐ)

బంగాళాఖాతంలో మన నౌకాదళం బలాన్ని పెనిపి దించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

కొన్ని అమిత్రదేశాలకు చెందిన బలాలు తర్గాములు బంగాళాఖాతంలో విహరిస్తున్నట్టు వెలువడినవార్తల దృష్ట్యా అక్కడ మన నౌకాదళం బలాన్ని అభివృద్ధిపరచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా అని శ్రీ బి. కె. పి. సిన్హా అడిగిన ప్రశ్నకు రక్షణమంత్రి ఇచ్చిన సమాధానంలో పై విధంగా చెప్పారు.

అయితే, ఈ విషయానికి సంబంధించిన వివరాలను చెప్పడానికి చవాన్ నిరాకరించారు. అది దీర్ఘకాలిక పథకం. కాని, అండమాన్, నికోబార్ దీవుల రక్షణకు సమాత్రమూ లోటులేని విధంగా సర్దాట్లు చేయడం బ్రిటిష్ తక్షణ లక్ష్యం అని రక్షణ మంత్రి వివరించారు.

బ్రిటిష్ప్రభుత్వం సోవియట్ యూనియన్ నుంచి కొన్ని జలాంతర్గాములను పరవరా చేసుకుంటున్నదని, మన నౌకాదళ సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి తెలియజేశారు.

బంగాళా ఖాతానికి, అరేబియా సముద్రానికి ప్రత్యేకంగా రెండు నౌకాదళ విభాగాలను ఏర్పాటుచేయనున్నట్టు నౌకాదళం ప్రధానాధికారి గత మే నెలలో ఎర్రకోటలో ప్రకటించిన విషయం వాస్తవమేనా అని శ్రీ ఎ. డి. ముడి ప్రశ్నించి ఆ ప్రతిపాదన వివరాలను తెలియపరచాలని కోరారు.

నౌకాదళం ప్రధానాధికారి ఎర్రాకుళంలో విలేకరులతో ఇష్టాగోష్ఠి జరుపుతూ నౌకాదళం అభివృద్ధి చెందిన కొద్దీ ఆ విధంగా రెండు విభాగాలను ఏర్పాటు చేయవలసివుంటుందని సూచించారని రక్షణశాఖ సేట్ మంత్రి శ్రీ ఎం. ఫామీస్ అహ్మద్ చెప్పారు. దేశ రక్షణ కృషిలో నౌకాదళం తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించడానికి తగినట్టు ఆధునిక పద్ధతులలో నౌకాదళాన్ని ప్రభుత్వం అభివృద్ధి పరుస్తున్నదని బంగాళాఖాతంలోనూ, అరేబియా సముద్రంలోనూ నౌకాదళం తన కార్యకలాపాలను నిర్వర్తిస్తుందని ఆయన చెప్పారు.

గఫార్ ఖాన్‌కు ఆహ్వానం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను భారత దేశానికి ప్రభుత్వం ఆహ్వానించింది, ఆయన ఈ ఆహ్వానం స్వీకరించారని ఆయన వచ్చే నెలలో నిర్ణయం కాలేదని విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు

ప్రభుత్వం న్యాయబద్ధమైన కోరికల పట్ల ప్రభుత్వానికి సంపూర్ణమైన పాలుభూతి ఉన్నదని, చట్టరీత్యా వారిని సమర్థించడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని శ్రీ జగజ్జీవన్‌రామ్ నాగాయణికు మంత్రి తెలిపారు.

బర్మా సరిహద్దులో కాల్పుల సంఘటన

లోక్‌సభలో నందా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2 పిటిఐ

భారత-బర్మా సరిహద్దులో ఇద్దరు భారతీయఅడవిజాతులవారు బర్మాఅధికారులు నిహాయిలమధ్య సెప్టెంబరు నెలవత్సరాలలో తొలిసారిగా జూలై 22, 28వ తేదీలలో ఎదురు కాల్పులు జరిగినట్టు రక్షణ మంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు లోక్‌సభలో చెప్పారు. తరువాత జరిగిన కాల్పులలో భారతీయ అడవి జాతులకు చెందిన ఒకవ్యక్తి మరణించాడు బర్మాపై సరిహద్దును అనుకొని ఉన్న ఒకచిన్న పటబుపు పరిసరాలలోని తాము గ్రామంలో కౌతకకాయం కనిపించింది

కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెప్పుతూ సభ్యులు ఈసంఘటనకు యెక్కువ ప్రాధాన్యం ఇవ్వనవసరం లేదని భారత దేశానికి బర్మా అధికారులతో అత్యంత సుహృద్భావపూరితమైన సంబంధాలు ఉన్నాయని అన్నారు. పరస్పర ఆసక్తిదాయకమైన విషయాలలో బర్మా సంపూర్ణంగా సహకరించిందని కూడా శ్రీ నందా చెప్పారు. సరిహద్దులో సంఘటనలు ఎట్టి అపోహలు పూర్వకం ఎన్నడు సంభవించలేదని భారతప్రభుత్వం అభిప్రాయపడినట్టు తెలియపరచవలసిన అగత్యం ఎన్నడు కలుగలేదని హోమ్ మంత్రి చెప్పారు. ఈ సంఘటన జరుగుతుంది బర్మా ప్రభుత్వాధికారులను కలుసుకొనిపూర్తి వివరాలను తెలుసుకోవలసిందిగా రంగూన్‌లోని భారతదౌత్య కార్యాలయాన్ని కోరినట్టు ఆయన తెలిపారు.

ఆకాశవాణి

గురువారం 4-8-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉ 6-00 సుప్రభాతం, భక్తి గీతం 6-10 భక్తిరంజని (విజయవాడనుండి కేంద్రం) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మా ముఖాముఖి 6-50 వార్తాగోష్ఠి విలయ విద్యాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ వరకు 7-45 మధుర సంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడ వరకు 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ 12-05 ప్రసారసమాప్తి. 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపటి 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సిద్దేశ్వరి దేవి 2-30 ప్రసార సమాప్తి.

సా 5-30 [illegible] ప్రకటనలు 5-35 గ్రామలక్ష్మి గ్రామీణ స్త్రీల కార్యక్రమము 6-50 బాలవిహార్ 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలకు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 [illegible] 6-30 వ్యవసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం 7-30 చతురంగం (విజయవాడనుండి కేంద్రం) 7-45 రాగం, తానం, పల్లవి: పోరి బాగభూషణం: వయొలిన్, వి.ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం 8-40 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఎమ్. సీతారామాచారి 10-15 ఎ.కె.పి. పటరాజన్: క్లారినెట్ 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

కడప

388.8 మీ (900 కిలోహెర్ట్జ్)

పా 6-30 నుండి రా 10-35 వరకు (శనివారములు మాత్రము)

పా 8-30 నుండి రా 11-05 వరకు

విశాఖపట్నం

822.6 మీ (980 కిలోహెర్ట్జ్)

పా 6-30 నుండి రా 10-35 వరకు

89.42 మీ (3355 కిలోహెర్ట్జ్) (హైదరాబాద్ మాత్రమే)

6-00 హైదరాబాద్ ఎ వరకు 7-42 ప్రసార సమాప్తి.

49.42 మీ (6120 కిలోహెర్ట్జ్)

[illegible]-30 [illegible] ఎ వరకు 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్ట్జ్) (హైదరాబాద్ మాత్రమే)

11-45 హైదరాబాద్ ఎ వరకు 12-05 ప్రసార సమాప్తి.

మ 12-30 హైదరాబాద్ ఎ వరకు 1-00 హైదరాబాద్ ఎ వరకు 2-10 గానమధుర 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్ట్జ్)

సా 5-30 హైదరాబాద్ ఎ వరకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరకు 9-20 విరామ సంగీతం (ఢిల్లీనుండి కేంద్రం) 9-30 హైదరాబాద్ ఎ వరకు 9-30 హైదరాబాద్ ఎ వరకు 10-35 వాతావరణసూచన, జనగణమన ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ 6-00 సుప్రభాతం, భక్తి గీతం, సూర్యోదయం ప్రసారవిశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మా ముఖాముఖి 6-50 బజారు రేటు 7-00 తెలుగులో వార్తలు 7-15 పిడుమామారు రంగయ్య: వాద్యబృందం 7-45 సంగీత కచేరి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 చిత్తూరు కె. ఎల్. రంగనాయకి 9-00 ప్రసార సమాప్తి.

మ 12-05 గానమధుర 12-15 వార్తలు-వ్యాఖ్యలు దేశభక్తిగీతము 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కేంద్రం) 1-00 పిడుమామారు రంగయ్య: వాద్యబృందం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా 5-30 సాయంత్ర ప్రకటనలు 5-35 గ్రామలక్ష్మి: బాలవిహార్ 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 పాటలు సినిమాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి కేంద్రం) 7-30 చతురంగం రూపకం 7-45 రాగం, తానం, పల్లవి (హైదరాబాద్ నుండి కేంద్రం) 8-40 చిత్ర తరంగిణి - ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామ సంగీతం 9-30 ఢిల్లీ నుండి కేంద్రం) 10-00 మాలతి సద్దుబాబు రావు. ఎస్. పి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, అన్నవరపు గోపాలం: మృదంగం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసారసమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.E. Editor: Gora Sastry.

ఒరిస్సాలో కుష్ఠువ్యాధి నివారణకు డెన్మార్క్ 22 లక్షలు సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 2 పి.టి.ఐ

ఒరిస్సాలోని గంజాం జిల్లాలో కుష్ఠువ్యాధి నివారణ కార్యక్రమాలనిమిత్తం 22 లక్షల రూపాయలు సహాయం చేయడానికి డెన్మార్క్ ప్రభుత్వం అంగీకరించింది

భూమి సేకరణ భవనాల నిర్మాణం, వాహనాలు పరికరాలుకొనడం, సిబ్బంది వేతనాలు మొదలైనవాటికి ఈ సొమ్ము వినియోగించబడుతుంది.

ప్రస్తుత ఒప్పందం ద్వారా ఒరిస్సాలో బాధపడు 20 వేలమంది కుష్ఠురోగులకు ప్రయోజనం కలుగుతుంది.

సహాయంచేస్తున్న దేశాల సౌభ్రాతృత్వ భావనకు సుబ్రహ్మణ్యం ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (యు.ఎన్ ఐ)

కొరియ వెంటనే విదేశాలు మనకు సహాయం అందజేయడం విశ్వమానవ సౌభ్రాతృత్వానికి చిహ్నమని కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో అన్నారు.

కార్యతగల సంస్థలు కూడా విదేశాలలో విరాళాలు సమాలు చేయడానికై మన దేశ పరిస్థితులను వక్రంగా చిత్రించి ప్రచారం చేస్తున్నారన్న కొందరు కుళ్ళుల విమర్శకు సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విధంగా అన్నారు

విరాళాల సేకరణకోసం విదేశీ ప్రతినిధులలో ఇటువంటి ప్రచారం జరుగకుండా చూడాలని విదేశాలలోని భారత రాయబారులను కోరామని ఢిల్లీలో ఉన్న విదేశీ రాయబారుల సహకారాన్ని కూడా అభ్యర్థించామని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు

మక్కరాజ్‌పేట విద్యార్థి సంఘం

మక్కరాజ్‌పేట, ఆగస్టు 2

మక్కరాజ్‌పేట ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి ఉపాధ్యక్షులుగా వి. వెంటయ్య, కార్యదర్శి సి. హెచ్. ఈశ్వర్ దరణ్, ఉపకార్యదర్శి వి. సి. రాములు, కోశాధిపతి సి. కృష్ణారెడ్డి, బి. వెంకటరెడ్డి, ఎ. హనుమయ్య, వి. సర్వారెడ్డి సభ్యులుగా ఎన్నికైనారు

శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తి వినియోగం

భారత విధానంలో ఎట్టిమార్పు లేదని అమెరికాకు స్పష్టీకరణ

న్యూయార్క్, ఆగస్టు 2 (పిటిఐ)

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలనే భారత విధానంలో ఎట్టిమార్పు లేదనీ, పాకిస్తాన్ ఆరోపణ కేవలం నిరాధారమనీ అమెరికాకు భారత దౌత్య ప్రతినిధి స్పష్టంగా తెలియజేసారు.

భారత దౌత్యాధికారి డాక్టర్ పి. కె. బెనర్జీ నిన్న అమెరికా విదేశాంగ అధికారులను కలుసుకొని పైవిషయం వివరించారు.

వివిధమార్గాలలో పాకిస్తాన్ ఆయుధాలు సేకరిస్తూ దాటవట్ట భారతప్రభుత్వం అందోళనను శ్రీ బెనర్జీ వ్యక్తంచేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ బెనర్జీ ఒకప్రకటనచేస్తూ, దుర్వినియోగాన్ని అరికట్టే కట్టుదిట్టాలేమీ తీసుకుంటా అణుశక్తి రియాక్టర్ల సంపాదించాలనే ఉద్దేశంతో భారతదేశంపై దుష్ప్రచారంచేస్తున్నదని వివరించారు

అణుశక్తి రియాక్టర్ల విషయంలో కెనడాతో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని భారతప్రభుత్వం తు. చ. తప్పకుండా పాటిస్తుందనీ, ఆవిషయం కెనడా ప్రభుత్వం స్పష్టీకరించిందనీ ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్ కొత్తగా ప్రారంభించిన రహస్యకార్యాలయం కాష్మీర్ ఒప్పందం ఉల్లంఘన అని ఆయన అన్నారు.

చైనా ప్రధాన సేనానిగా యాంగ్‌చెంగ్‌వూ నియామకం

హాంకాంగ్, ఆగస్టు 2 (రాయిటర్)

వైమానికదళబలాల ప్రధాన సేనానిగా యాంగ్ చెంగ్ వూ తాత్కాలికంగా నియమితులైనారు.

ఇదివరలో ప్రధాన సేనానిగాను, ఉపప్రధానిగాను వ్యవహరించిన లోజూయిచింగ్ ఏమైనదీ తెలియటంలేదు. ఇటీవల ఆయన బహిరంగసభలు, పేడుకలలో కనిపించటమేలేదు.

యాంగ్ చెంగ్‌వూ కొరియా యుద్ధంలో సేనానిగా ప్రసిద్ధిచెందారు ఆయన చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యుడుగా ఉన్నారు.

మావత్సవదనీ ప్రసారం సందర్భంలో యాంగ్ చెంగ్‌వూ ఒక ప్రకటనచేస్తూ, మావో సిద్ధాంతాల పరిరక్షణకై వర్గపోరాటానికి సైన్యం అగ్రగామిగా కొనసాగగలదని అన్నారు.

తూర్పు జర్మనీ ఉపప్రధానితో కామరాజ్ చర్చలు

బెర్లిన్, ఆగస్టు 2 ఎ యస్.పి

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ తూర్పుజర్మనీ ఉపప్రధాని గెర్హార్డ్ నియిస్‌తో నేడు తూర్పు బెర్లిన్‌లో సమావేశమైనారు.

ఉభయ దేశాలమధ్య ఆర్థిక, సాంకేతిక సంబంధాలను పెంపొందించుకొనే అవకాశాలను గురించి వారు చర్చించినట్టు తూర్పుజర్మనీ వార్తాసంస్థ ప్రకటించింది.

ఇండియా – తూర్పు జర్మనీల మధ్య వాణిజ్యం 1965లో, క్రిందటి సంవత్సరానికంటె 22 శాతం పెరిగింది.

వేములవాడ విద్యార్థిసంఘం

వేములవాడ, ఆగస్టు 2

వేములవాడ విద్యార్థి సంఘానికి ఈ క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

అధ్యక్షుడు శ్రీయుత వి. లక్ష్మీనారాయణ కార్యదర్శి కుతుబొద్దీన్, క్రీడల కార్యదర్శి ఎం. కొండయ్య, సంఘసేవ కార్యదర్శి పి. మల్లికార్జునాచారి, సాంస్కృతిక కార్యదర్శి బి. ఎల్లయ్య

అవిశ్వాస తీర్మానంపై చర్చ

(1 వ పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేసారు.

సైనికంగాను, రాజకీయంగాను మాజాతిని కాపాడి దిగజారకుండా చేసి ప్రభుత్వం దేశాభివృద్ధి సాధించలేదు. నిధానంగా ప్రభుత్వం తన శక్తిని కోల్పోతున్నది కాబట్టి దాని పై అవిశ్వాసతీర్మానంపై ప్రతిపాదించడానికి అదులు జారీచేయవలసిందని శ్రీ కృష్ణమేనన్ అన్నారు.

ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ ప్రతిపక్షాలు సత్యమ్మాయ ప్రతిపాదనలు వేటిని జరుపలేదని శ్రీ జె. రామేశ్వరరావు (ఆంధ్ర-శాసనసభ) నేడులోక్‌సభలో అన్నారు.

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభ చర్చ సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ రామేశ్వరరావు పైవిధంగా అన్నారు.

ప్రతిపక్షాలకు విధానాలనే లేక పోవటం, విధానాలనేవే వాటినిఒకపారి పక్కటించటం జరిగితే తాము వాటికి కట్టుబడి ఉండవలసి వస్తుందనే భయమే ఈ లోపానికి కారణమా అని ఆయన సవాలు చేశారు.

ప్రజలను అయోమయపరచి అరాచకాన్ని కల్పించాలనే ప్రతిపక్షాలు కాంక్షిస్తున్నాయని ఆయన అన్నారు. క్రమబద్ధమైన పరిస్థితులలో ప్రతిపక్షాలు పెంపొందగలవని వారు భావిస్తున్నట్టు ఆయన ఆరోపించారు.

వియత్నాం సమస్యపై భారతశాంతి ప్రతిపాదనలపట్ల శ్రీ హిరేన్ ముఖర్జీ విమర్శలను ప్రస్తావిస్తూ గత సెప్టెంబరులో జరిగిన పోరాటంలో పాకిస్తాన్ దురాక్రమణదారుగా ప్రకటించని సోవియట్ యూనియన్ మరుగా ఖండించవలసిందేనని శ్రీ రామేశ్వరరావు అన్నారు.

పరిస్థితులలో ఏపరిణామాన్ని ఖండించినందు వల్ల ఎవరికీ మేలు కలుగదని భారత పాకిస్తాన్‌లు తాష్కెంట్‌లో చర్చలు జరిపేలా సోవియట్ యూనియన్ కృషి చేసిందనీ వియత్నాం విషయంలో ఇండియా అట్టి యత్నానికే పూనుకోటంచే ఒత్తిడికి లోనౌతున్నట్టుగా ఆరోపిస్తున్నారని ఆయన అన్నారు.

గత 10 సంవత్సరాలుగా గుప్తంగా విలువ తగ్గటమనేది జరుగుతూనే వచ్చినందున, రూపాయి విలువను అధికార పూర్వకం గా తగ్గించడమనేదే అప్పటి పరిస్థితులలో ఉత్తమ పరిష్కారంగా కనిపించిందని ఆయన పేర్కొన్నారు.

అమ్మకమునకు

రెండుసారు ఉపయోగింపబడిన 26 వేల వ. అ. పెంటరింగ్ మెటీరియల్ చేకు ప్లాంటు వర్కిన్ మరియు 17 అ పొడవైన కమానా పోనులు నిజామాబాద్‌లో సారంగపూర్ అవార్ గోడౌన్ వద్ద అమ్మకానికి గలవు. కొనదలచిన వారు 100 వ అ. కు. రేటును అంకెసారిగా ఇవ్వాలి

లక్ష్మీచంద్ అండ్ కాల్‌చంద్
3-4-547 బర్కత్ పుర,
హైదరాబాద్, ఫోన్: 41912

(ఆ5 -8822)

నేడే చూడండి!

రోజు 3ఆటలు: 2-30, 6-00, 9-30
శ్రీనివాస్-వరంగల్

వ్యవసాయ పరపతి కార్పొరేషన్ ఏర్పాటుకు బిల్లు

కేంద్ర మంత్రి మిశ్రా వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 2

వ్యవసాయ పరపతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఒక బిల్లును రూపొందిస్తున్నామని కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ యస్. డి. మిశ్రా వెల్లడించారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ప్రతిపాదనను ఆమోదించారని శ్రీ మిశ్రా తెలియజేసారు.

నేడు లోక్‌సభలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

రుణాలు ఇవ్వడానికి అనువరించే పద్ధతి, మాత్రాలు ఈ బిల్లులో ఉంటాయనీ, ఈ కార్పొరేషన్ ఇచ్చేరుణాలపై వడ్డీరేటు సహకార సంస్థలు వసూలు చేసే వడ్డీరేటుకు సమానమేనని ఆయన చెప్పారు.

అన్ని భాషలలోను
వివిధ రకాల రబ్బర్ స్టాంపులు
కావర్ నేమ్ ప్లేట్లు, "డై"లు,
చప్రాసీల బ్యాడ్జీలు, ఎంబోజర్లు మొ.
సుందర్ అండ్ కో
287, కోఠి, బస్ స్టాండ్, సుల్తాన్ బజార్
హైదరాబాద్
(B.A.P.)

నేషనల్ ట్రాన్సిస్టర్

జపాన్ వారి పాకెట్ రేడియో వృద్ధి. పెద్ద రేడియో వలె వినిపిస్తుంది. అన్ని స్టేషన్లు. లౌడ్ స్పీకర్లు జపాన్‌లో తయారయ్యాయి. సంగీతం, వార్తలు మొ. స్పష్టంగా వినండి. ప్రపంచంలో ప్రతి స్టేషను వినిపిస్తుందని గ్యారంటీ. వెంటనే వాడకానికి సిద్ధంగా ఉంచడం జరుగును. బాటరీ సెల్సుతో పని చేస్తుంది. రెండు కిపీలుగా ఉంటుంది. 3ఏండ్లు గ్యారంటీ. డిలక్స్ టైప్. టి ఆర్ 45. ధర రు.45-50. ఎ.సి.పి. బాటరీ రు.4-50. రేడియో లెదర్ కేసు రు. 5

CEYLON RADIOS (AB-49) DELHI-6
P. Box 1257

అమ్మాయిలూ! అబ్బాయిలూ!

పి. యు. సి. 12వ తరగతి 66 (సప్లిమెంటరీ)లో

100% విజయం తథ్యం

తరగతులు చురుకుగా సాగుతున్నాయి-ఇప్పుడయినా మీరు చేరండి

87 పబ్లిక్ పరీక్షలకు

"పాసు శాతం కేళ-ప్రీజు లేదు." సర్టిఫికేట్ డి

పి. యు. సి-12వ తరగతి

ఆంధ్రా ఉస్మానియా, హెచ్. ఎస్. సి. మెట్రిక్: ఆంగ్లము తెలుగు, హిందీ మీడియం, విద్యార్థుల వర్గీకరణ-రెగ్యులర్ హాస్టల్ ట్యూషన్లు మరియు ఎఫిలియేషన్.

ప్రాస్పెక్టస్ కు 30 పై పోస్టే: 47313 వేళలు పా. 5 నుంచి రా. 9-00 వరకు

మినర్వా ట్యుటోరియల్ కాలేజ్
అఫ్‌జల్‌గంజ్, గోల్ బంగళా, హైదరాబాద్
(VISTAS)

ఆగస్టు 5 విడుదల

రామమందిరమా! రాజమండపాలా! ఏది ఆనందదాయకమో!! ప్రబోధించి పరవరింపజేసే రక్తి భక్తి మేళవించిన ధన్యజీవుల పుణ్యచరిత్ర.

భారత్ ఫిల్మ్స్

భక్త పోతన

చిత్రాత: టి. విశ్వేశ్వరరావు * స్క్రీన్‌ప్లే & డైరెక్షన్: జి. రామినీడు

రచన: సముద్రాల రాఘవాచార్య • మాటలు: దాసం గోపాలకృష్ణ • సంగీతం: యస్. రాజేశ్వరరావు • కెమెరా: పి. నాగేశ్వరరావు • తళుకు: రాజేంద్రకుమార్ B.A. • నృత్యం: పసుమర్తి • కూరుపు: హనుమంతరావు • పాడక్షన్ మేనేజర్: డి. కోటేశ్వరరావు

ఉదయం 11 గంటలకు మార్నింగ్ షోతో ప్రారంభం

దీపక్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికిందరాబాద్ | రామా వరంగల్ | అశోక్ నిజామాబాద్

శుక్రవారం 5 వ తేదీనుంచి, 7 వ తేదీవరకు రోజు 4 ఆటలు: 11-00, 2-30, 6.00, 9-30.

అడ్వాన్స్ బుకింగు రెండుథియేటర్లలో రేపటినుంచి పగలు 11.00 గంటలు మొదలు 1.00 గంటవరకు వుంటుంది